

# సూర్య

శ్రీ దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 1 ఫిబ్రవరి 2026 పేజీలు 8


## ప్రభుత్వ పథకాలను నిరుపేదలకు లబ్ధి చేకూర్చాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అర్హులైన నిరుపేదలకు లబ్ధి చేకూర్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మక్తల్ నియోజక వర్గంలోని ఉట్కూరు, మక్తల్, మాగనూరు, కృష్ణా, నర్వ మండలాలలోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం, గ్రామ పంచాయతీలలో ఆస్తి పన్ను వసూళ్ల పై కలెక్టర్ ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపివోలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పై అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో మక్తల్ నియోజక వర్గం వెనుకబడి ఉండటంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయిలో ఎంపీడీవో లు సమన్వయంతో పనిచేసి వారం రోజుల్లో ఇండ్ల నిర్మాణ పనులను వేగంగా చేయించాలన్నారు. గ్రామాల వారీగా ఇచ్చిన లక్ష్యం ఇప్పటి వరకు సాధించిన ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలలో పూర్తిగా వెనకబడిన కృష్ణా మండలానికి సంబంధించి ఎంపీడీవోనువివరణ కోరారు. పంచాయతీ కార్యదర్శులు తమ తమ గ్రామాలకు రోజూ ఉదయం 9:30 గంటలలోపు చేరుకోవాలని లేని పక్షంలో వేతనంలో కోత విధించాలని ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలకు ఆలస్యంగా వస్తున్న పంచా యతీ కార్యదర్శులను ఎందుకు ఆలస్యంగా వస్తున్నారని నిలదీశారు. ఎవరి గ్రామాలలో వారు ఉదయం 9:30 గంటలకు అందుబాటులో ఉండాల్సిందేనని తేల్చి చెప్పారు. కారణాలు చెప్పకుండా పనితీరు మెరుగు పరచుకోవాలన్నారు. అలాగే గ్రామాలలో జాబ్ కార్డులు ఉన్న వారికి కనీసం 100 రోజుల పని దినాలను కల్పించాలని తెలిపారు. లేబర్ టర్న్ అవుట్ పెంచాలన్నారు. గ్రామాల్లో నిర్దేశించిన ఆస్తిపన్ను లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. వారం రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ఉపాధి హామీ పథకం అమలు, ఆస్తి పన్ను వసూళ్ల లక్ష సాధనకు కృషిచేసి ఆయా పథకాలలో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని కలెక్టర్ కోరారు. ఈ సమీక్షలో హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, ఆయా మండలాల ఎంపీడీవో లు, ఎంపీ ఓలు పాల్గొన్నారు.

## మద్దిమడుగులో సెల్‌టవర్‌ను ఎమ్మెల్యే వంశీ కృష్ణతో కలిసి ప్రారంభించిన ఎంపీ డాక్టర్ మల్లు రవి







**పదర, సూర్యన్యూస్.** పదర మండల పరిధిలోని మద్దిమడుగు గ్రామంలో శనివారం నాడు నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి ఎయిర్టెల్ టవర్‌ను ప్రారంభించారు. అంతకంటే ముందు ఎంపీ మల్లు రవిని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఈవో రంగాచారి అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ మద్దిమడుగులో ఉన్న శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయానికి దైవదర్శన నిమిత్తం తెలంగాణ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి ప్రతిరోజు భక్తులు వచ్చి పోతుంటారు. కానీ సెల్ టవర్ లేకపోవడంతో భక్తులు. ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సెల్‌టవర్‌ను ఏర్పాటు చేస్తానని. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఎంపీ డాక్టర్ మల్లు రవితో కలిసి సెల్ టవర్ ను చేస్తానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజా పాలన కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీ మేరకు ఎంపీ మల్లు రవితో చర్చించి మద్దిమడుగుకు సెల్‌టవర్‌ను మంజూరు చేయించి ఇచ్చిన మాట నిలబెట్టుకొని ఈరోజు సెల్ టవర్ ప్రారంభించడం జరిగింది ఆయన అన్నారు.

మిగతా 2లో

## సర్వే ఎవరిది, బీ-ఫాం ఎవరికి
## కొల్లాపూర్ రాజకీయాల్లో టెన్షన్

- బీ-ఫాం ఎవరిది మున్సిపల్ ఎన్నికల్లో నేతల పరుగులు
- మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్-బీఆర్ఎస్-బీజేపీ పార్టీల్లో బీ-ఫాం హడావుడి
- బి ఫారం ఇవ్వకపోతే పరిస్థితి ఏమిటి అంటున్న పోటీలో ఉన్న నాయకులు

**కొల్లాపూర్ సూర్య న్యూస్:** మునిసిపల్ ఎన్నికల్లో నామినేషన్ల పర్వం ముగియగానే అసలు రాజకీయ సందడి మొదలైంది. నామినేషన్ వేసిన నాయకులంతా ఇప్పుడు ఒక్క లక్ష్యంతో పార్టీ కార్యాలయాలు, కీలక నేతల చుట్టూ తిరుగుతున్నారు. బీ ఫాం ఎవరి చేతికి వస్తుందన్నదే ఇప్పుడు మున్సిపల్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. నా పేరు లిస్టులో ఎలా ఉంది?సర్వే ఎవరి వైపు ఉంది? నాకు టికెట్ వస్తుందా? అంటూ నేతలను కలవడంలో అభ్యర్థులు నానా తంటాలు పడుతున్నారు.అధికార పార్టీలో మాత్రం అంతర్గత చర్చలు హోరెత్తుతున్నట్లు సమాచారం. సర్వే గణాంకాల ఆధారంగా టికెట్లు ఇవ్వాలా? లేక పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన పాత కార్యకర్తలకు అవకాశం ఇవ్వాలా? అనే అంశంపై నేతల మధ్య తీవ్ర తరజన భర్జన కొనసాగుతోందని తెలుస్తోంది. కొన్ని చోట్ల సర్వేలో ముందున్నవారు, మరికొన్ని చోట్ల పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తల మధ్య పోటీ ఉత్కంఠకు దారితీస్తోంది. ఇక ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నట్లు సమాచారం. స్థానిక నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తల నుంచి రిపోర్టులు తెప్పించుకుంటూ ఎవరు గెలుపు గుర్రంగా నిలుస్తారో అంచనా వేస్తోంది. ప్రజల్లో ఆదరణ ఉన్న అభ్యర్థులను రంగంలోకి దింపితే ఫలితం తమవైపే ఉంటుందన్న విశ్వాసంతో వ్యూహాలు రచిస్తున్నట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ కూడా స్థానిక బలాబలాలపై లోతైన విశ్లేషణ చేస్తోంది. గత ఎన్నికల ఫలితాలు, క్యాడర్ బలం, అభ్యర్థి వ్యక్తిగత ఇమేజ్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని టికెట్లు ఖరారు చేయాలన్న ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. పార్టీకి నమ్మకంగా

మిగతా 2లో

## సర్పంచ్ చెప్తేనే
## అంగన్‌వాడీలో గుడ్లు ఇస్తారంట



**మహమ్మదాబాద్ సూర్యన్యూస్:** అంగన్ వాడీ కేంద్రాలలో పిల్లలకు బాలింత లకు. గర్భిణీలకు ఇచ్చే పౌష్టికాహారం (ఫుడ్)సరి అయిన టైంకు అందడం లేదంటూ టీచర్లపై గొడవకు దిగిన గ్రామస్తులు. వివరాల్లోకి వెళితే మం డల పరిధిలోని చిన్నా యపల్లి గ్రామం లో రెండు గ్రామాల అంగన్వాడి సెంటర్లను కలిపి ఉమ్మడిగా( క్లబ్)ఒక అంగన్ వాడీ సెంటర్ నిర్వహిస్తున్న టీచర్లు. శనివారం నాడు పాఠశాలో ఇచ్చే గుడ్లు. (టిహెచ్ఆర్) విద్యార్థులకు ఇవ్వకుండా ఎందుకు పంపిస్తున్నారు అంటూ టీచర్ నిలదీసిన గ్రామస్తురాలు. సోమవారం నాడు సర్పంచ్ మీటింగ్ ఏర్పాటు చేస్తాడు ఆ మీటింగ్లో మీకు గుడ్లు ఇస్తాం అంతవరకు ఇవ్వము వెళ్లిపోండి అంటున్న టీచర్లు. ఇదెక్కడి మాయ విద్యార్థులకు వచ్చే గుడ్లు ఇవ్వమంటే సర్పంచ్ పేరు చెప్పి గుడ్లు ఇవ్వడం లేరు. మాకు గుడ్లు ఇవ్వాలి అంటూ భీష్మంచి కూర్చున్నారు. వాస్తవానికి అంగన్వాడీ సెంటర్లో వచ్చే ఫుడ్డు విద్యార్థులకు ఇవ్వవలసిందే. గ్రామ సర్పంచులు కానీ ఇంకెవరైనా అధికారులు కానీ ఏదైనా మీటింగ్ నిర్వహించినప్పుడు అంగన్వాడి ఫుడ్ ఇస్తున్నారా లేదా అని బెన్ఫిషర్ ని అడుగుతారు కానీ ఫుడ్డ్ ఆపండి నేను ఇచ్చేంతవరకు అని ఎవరు అంగన్వాడి టీచర్లకు ఆజ్ఞలు జారీ చేయరు. విచిత్రం ఏమిటంటే కానీ ఈ సెంటర్లో అంగన్వాడి టీచర్లు సర్పంచ్ మీటింగ్ అయ్యేంతవరకు గుడ్లు ఎవరికి ఇయ్యము అంటూ చాలామందిని పంపివేశారు. సూపర్వైజర్లు అంగన్వాడి సెంటర్లను తనిఖీ నిర్వహించడం లేదన్నట్లు తెలుస్తుంది. చాలా గ్రామాలలోని అంగన్వాడీ టీచర్లు జెండా కార్యక్రమం రోజు కానీ మరియు పాఠశాలకు వచ్చిన రోజు కూడా యూనిఫాంలో లేకుంటారని గ్రామస్తులు తెలుపుతున్నారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి అంగన్వాడీ టీచర్లకు యూనిఫామ్ ఇస్తే యూనిఫామ్ లేకుండా అంగన్వాడీ టీచర్లు పాఠశాలకు వస్తున్నారు అని గ్రామస్తులు తెలుపుతున్నారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**గోపాలపేట సూర్య :** మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పై రాజకీయ వేధిం పులకు వ్యతిరేకంగా మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర బి ఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలరాజు టౌన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ కాశీనాథ్ ఎండి మతిన్ ఉపసర్పంచ్ కేశవులు వార్డు సభ్యుడు బాలచంద్రయ్య కె ఆంజనేయులు దాసరి రాజు పెద్ద వెంకన్న దేవయ్య మోగులాలు ఎద్దుల గోపాల్ వి సత్యనారాయణ గాజుల శ్రీనివాసులు మన్యం నాయక్ శివ మూర్తి వడ్డే గోపాల్ బత్తుల వెంకటయ్య జహంగీర్ హార్యా భాస్కర్ రాములు హమాలి వెంకటయ్య బైండ్ల మహేష్ ఆటో బాలాజీ లక్ష్మయ్య ఎద్దుల చెన్నయ్య కాజా సెనగల శేషయ్య బండారు వెంకటేష్ బండారు వెంకటయ్య నాయకులు పాల్గొన్నారు.

## మద్దిమడుగులో సెల్‌టవర్‌ను ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి ప్రారంభించిన ఎంపీ డాక్టర్ మల్లు రవి

(మొదటి పేజీ తరువాయి)

గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం సెల్‌టవర్ గురించి ఏమాత్రం ఆలోచించలేదని ఆయన ఆరోపించారు. ఈ సెల్ టవర్ ప్రారంభంతో భక్తులకు మెరుగైన సమాచార వ్యవస్థ అమల్లోకి వచ్చిందని ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు. ప్రజా సంక్షేమానికి దేవుని ఆశీర్వాదం నిరంతరం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు రాములు నాయక్. డాక్టర్ విష్ణుమూర్తి. మాజీ వైస్ చైర్మన్ అల్లర మాజీ వైస్ చైర్మన్ అల్ల రాజు. మాజీ ఎంపీపీ అచ్చిరెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్. అనిల్. మాణిక్యం. మాజీ జెడ్పిటిసి రాంబాబు. ఆలయ కార్యనిర్వహణ అధికారి రంగాచారి. ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి. కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దేవరకద్ర నియోజకవర్గ మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ జెండా విజయకేతనం ఎగురవేయాలి - జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్



**దేవరకద్ర సూర్యన్యూస్:** మున్సిపల్ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలుగా నిలుస్తాయని, ప్రజల నిత్యజీవిత సమస్యలకు నేరుగా పరిష్కారం చూపే స్థానిక పాలనను మరింత బలోపేతం చేసే అత్యంత కీలక ఘట్టమని జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ పేర్కొన్నారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి లైట్లు, తాగునీరు వంటి మౌలిక సమస్యలు ప్రజల జీవితాలతో నేరుగా ముడిపడి ఉన్నవని, వాటిపై ప్రతి వార్డులో కౌన్సిలర్ బలంగా పనిచేసినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన ఎస్సీ స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను అర్థం చేసుకొని ప్రభుత్వానికి నేరుగా అనుసంధానంగా పనిచేసే స్థానిక పాలనను బలోపేతం చేయడానికి ఈ మున్సిపల్ ఎన్నికలు కీలకమైనవని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు భవనం, కాలేజ్ భవనం, మున్సిపల్ కార్యాలయ భవనం, వంద పడకల ఆసుపత్రి, అండర్‌పాస్ వంటి శాశ్వత అభివృద్ధి పనులు జిఎంఆర్ గారి దూరదృష్టికి నిదర్శనమని తెలిపారు. అభివృద్ధిని మాటల్లో కాకుండా పనుల్లో చూపించిన నాయకుడు జిఎంఆర్ గారని, అలాంటి నాయకత్వానికి బలంగా నిలవాలంటే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన పిలుపునిచ్చారు. జిఎంఆర్ గారికి దేవరకద్ర మున్సిపాలిటీని గెలిపించి, ప్రజల తరఫున గొప్ప బహుమతిగా అందించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే, జిఎంఆర్ గారి నాయకత్వంలో మున్సిపాలిటీలను మరింత వేగంగా అభివృద్ధి బాటలో నడిపించగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశయాలకు ప్రతిబింబంగా నిలిచే ప్రజా ప్రభుత్వాన్ని దీవించి, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను గర్వంగా ఎగరేయాలని జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ ఘనంగా పిలుపునిచ్చారు.

## కొల్లాపూర్ రాజకీయాల్లో టెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నవారికే ప్రాధాన్యం ఇవ్వాలన్న వాదన కూడా బలంగా వినిపిస్తోంది. ఇక భారతీయ జనతా పార్టీ బీజేపీ ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో గట్టి పోటీ ఇవ్వాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతి వార్డులో బలమైన, ప్రజల్లో గుర్తింపు ఉన్న వ్యక్తులను నిలబెట్టి రాజకీయంగా లాభపడాలన్న వ్యూహంతో అడుగులు వేస్తున్నట్లు సమాచారం. కొన్ని ప్రాంతాల్లో కొత్త ముఖాలను, మరికొన్ని చోట్ల అనుభవం ఉన్న నాయకులను ముందుకు తెచ్చే ప్రయత్నం జరుగుతున్నట్లు చర్చ సాగుతోంది. మొత్తానికి నామినేషన్లు ముగిసినా రాజకీయ ఉత్కంఠ మాత్రం ఇంకా పెరుగుతూనే ఉంది. బీ--ఫాం ఎవరికి దక్కుతుందో, చివరికి ఏ పార్టీ వ్యూహం ఫలిస్తుందో చూడాలంటే ఇంకొన్ని రోజులు వేచిచూడాల్సిందే. అప్పటివరకు మునిసిపల్ రాజకీయాలు ప్రజల్లోనూ పార్టీల్లోనూ హాట్ టాపిక్‌గా కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది.

## యూనివర్సిటీలలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి - పిడిఎస్‌యూ

**పాలమూరు సూర్యన్యూస్:** యూనివర్సిటీలలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని పిడిఎస్‌యు నాయకుడు డిమాండ్ చేశారు. యూనివర్సిటీ లలో నెలకొన్న సమస్యల పరిష్కరించాలని ఆధ్వర్యంలో శనివారం పాల మూరు యూనివర్సిటీ పిజి కాలేజీలో జరిగిన సమావేశంలో పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు బి.మారుతి మాట్లాడుతూ పాలమూరు యూనివర్సిటీలో పిహెచ్డి చేస్తున్న విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని,సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సుగా చేయాలని, యూనివర్సిటీ విద్యార్థులకు మెస్ డిపాజిట్ ఫీజు లేకుండా ఉచిత మెస్ సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వమే కల్పించాలన్నారు. యూనివర్సిటీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి లోకాన్ని సమరానికి సిద్ధం చేస్తామని అన్నారు.అదే తరహాలో విద్యకు మత తత్వాలను జోడించే జాతీయ విద్యావిధానం-2020 రద్దు చేయాలని నూతన ముసాయిదా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పిడిఎస్ యూ యూనివర్సిటీ నాయకులు బాలు,నవీన్ సంజీవ్,రాకేష్ జిల్లా నాయకులు వినోద్, సాగర్,ప్రవీణ్ పాల్గొన్నారు.

## నేడు దయానంద సరస్వతి ద్విశతాబ్ది జయంతోత్సవం

**పాలమూరు సూర్యన్యూస్:** భారతీయ ప్రథమ స్వాతంత్ర్య సమర యోధుడు, దళితోధారకుడు, సత్యార్థస్థాపకుడు మహర్షి దయానంద సరస్వతి 202 వ ద్విశతాబ్ది సంవత్సర జయంతోత్సవాల సందర్భంగా ఆదివారం స్థానిక పారిశ్రామిక వాడలోని సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో నిర్వహించనున్నట్లు సత్యార్థ సంఘ అధ్యక్షుడు అగ్నిముని వానప్రస్థి తూము సుభాష్ ఆర్య ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి తమిళనాడు చెన్నై నుండి మహిళా శక్తి హేమలత ఆర్య, ఓయూ విశ్రాంత తెలుగు భాష అధ్యక్షుడు ఆచార్య మసన చెన్నప్ప, మద్ది అనంతరెడ్డి, పొద్దుటూరు ఎల్లారెడ్డి, జగపతిరావు, జైశంకర్ ఆర్య, గంగాధర్ లు పాల్గొంటారని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నేడు శ్రీ సత్యసాయి బాబా కవితా సంకలనం ఆవిష్కరణ

### - తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ

**పాలమూరు సూర్యన్యూస్:** నేడు భగవాన్ శ్రీసత్యసాయి బాబా శత జయంతి ఉత్సవ కవితా సంకలనం ఆవిష్కరణ మహోత్సవం నిర్వహించనున్నట్టు తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్ష కార్యదర్శులు రావూరి వనజ, జి.శాంతా రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని బస్టాండు దగ్గరలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ భవనం లో ఉదయం 9 గంటలకు కవి సమ్మేళనం ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖపూర్ అధ్యక్షులు ఆచార్య మసన చిన్నప్ప, గౌరవ అతిథులుగా ప్రముఖ కవి హర్ష నిష్ణాత బాబు దేవిదాస్, పరమార్థకవి వెల్దండ సత్యనారాయణ రావు విద్యావేత్త లక్ష్మణ్ గౌడ్, విశ్రాంత ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి ప్రముఖ కవి గంట మనోహర్ రెడ్డి అవధాని చుక్కయపల్లి శ్రీదేవి హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలోని కవులు కళాకారులు,సాహిత్య అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## విస్ డమ్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం



**కల్వకుర్తి సూర్యన్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని విస్ డమ్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల తినుబండరాలను స్వయంగా తయారుచేసి పాఠశాల ఆవరణలో స్టాల్‌గా ఏర్పాటుచేసి తయారుచేసిన తినుబండారాలను విక్రయించారు. పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు చిన్ననాటి నుండి వంటలపై అవగాహన అవసరం అని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్ ప్రోగ్రాంకు వచ్చిన మైనార్టీ సెల్ నాయకురాలు, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యురాలు రేష్మ బేగం విద్యార్థులు తయారుచేసిన తినుబండారాలను పరిశీలించి కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు- 2026 దృష్ట్యా ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి నిర్వహించు వివరాలను పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని, ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## రేషన్ కార్డుకు ఈకేవైసీ తప్పనిసరి



**మహమ్మదాబాద్, సూర్యన్యూస్:** రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఇకేవైసీ చేయించుకోవాలని రేషన్ షాప్ డీలర్‌ల అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. తాసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి ఆదేశాల మేరకు. శనివారం నాడు మహమ్మదాబాద్ మండలం రేషన్ షాప్ యజమానులు అంత కలిసి రేషన్ డీలర్‌రా గౌరవ అధ్యక్షుడిగా కే కృష్ణయ్య, అధ్యక్షుడిగా ఎన్ లక్ష్మయ్యను, సెక్రెటరీగా, ఎన్‌నరేందర్‌గౌడ్‌ను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రేషన్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరూ స్థానికంగా ఉన్నరేషన్ షాప్‌కు వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న అధ్యక్షుడు లక్ష్మయ్య, నరేందర్ గౌడ్ ను,పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రేషన్ షాప్ డీలర్లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడుగా దిండికాడి గోపాల్



**మహమ్మదాబాద్, సూర్య న్యూస్ :** మహమ్మదాబాద్ మండలం శనివారం నాడు నంచర్ల గ్రామ సర్పంచ్ గాయత్రి దేవి నివాసంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,సీనియర్ బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మహమ్మదాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా దిండికాడి గోపాల్ ను ఎన్నుకున్నారు.ఈసందర్భంగా నూతనంగా ఎన్నుకున్న బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుని గోపాల్ ని,శాలువలతో పూలమాలతో బిఆర్ఎస్ నాయకులు సన్మానించారు.కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ పి వెంకటరామిరెడ్డి,మాజీ ఎంపిటిసి,అడివియ్య,గోపాల్ రెడ్డి, తిరుమల్ రెడ్డి,రఘు,సర్పంచ్ రాజయ్య,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల అస్వస్థతపై ఆందోళన వద్దు - ఆసుపత్రికి హుటా హుటిన చేరుకున్న ఎమ్మెల్యే. మేఘా రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** కొత్తకోట బీసీ బాలికల వసతి గృహంలో అస్వస్థతకు గురైన బాలికల ఆరోగ్య పరిస్థితిపై ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు.అస్వస్థతకు గురైన బాలికలతో ఎమ్మెల్యే గారు నేరుగా మాట్లాడి విషయం తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో వసతి గృహ వార్డెన్స్ తో మాట్లాడి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి ఆయన సూచించారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి దుర్మరణం -సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి కళ్లదానం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన చౌటపల్లిలో చోటుచేసుకుంది. ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఇప్పటూరు గ్రామ పరిధిలోని చౌటపల్లికి చెందిన ఆంజనేయులు గౌడ్(43)అనే వ్యక్తి గత నెల 30వ,తేదీన తన ద్విచక్ర వాహనంపై మండల కేంద్రంలో తన సొంత పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో మండలంలోని లోకిరేవు సమీపంలో అతివేగంగా,అజాగ్రత్తగా వాహనం నడుపుతూ వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కలో గల చెట్టును ఢీకొట్టడంతో ఆంజనేయులుకు తలకు చేతులకు బలమైన గాయాలు అయ్యాయి కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆంజనేయులు మృతి చెందాడు.కాగా ఆంజనేయులు కుటుంబ సభ్యులు కళ్ళను హైదరాబాద్ లోని సరోజినీ కంటి ఆసుపత్రికి దానం చేయడం జరిగింది.శనివారం ఆంజనేయులు గౌడ్ భార్య సుధారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

# అచ్చంపేట ఏరియా హాస్పిటల్‌ను సందర్శించిన డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే




**అచ్చంపేట సూర్యన్యూస్:** అచంపేట పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో హాస్పిటల్లో నూతనంగా ఏర్పాటుచేసిన వాషింగ్ మెషిన్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షులు ఏమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ శనివారం ప్రారంభించారు. అనంతరం చికిత్స పొందుతున్న రోగుల వివరాలను అడిగి తెలుసుకుని వారికి అందుతున్న చికిత్స వివరాలు డాక్టర్‌లని అడిగి తెలుసుకున్నారు, రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. త్వరలోనే ఐసియు మరియు డయాలసిస్ సెంటర్ బెడ్స్ కూడా పెంచడం జరుగుతుందని, ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సూపరిడెంట్ డా.ప్రభు, డా. ప్రదీప్ రాజ్, ఇతర డాక్టర్లు హాస్పిటల్స్ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామాలలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి

## - విద్యుత్ శాఖ ఎస్సీ బీమా నాయక్



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న గ్రామాలలో విద్యుత్ సమస్య తో పాటు లో వోల్టేజ్ లేకుండా చూడాలని విద్యుత్ శాఖ ఎస్సీ బీమా నాయక్ తెలిపారు. శనివారం ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కోయిలకొండలో క్షేత్రస్థాయిలో విద్యుత్ ట్రాన్స్ఫారములు, స్తంభాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు బోరు మోటార్లకు ఎక్కడైతే లో వోల్టేజ్ సమస్య ఉంటుందో నూతన విద్యుత్ ట్రాన్స్ఫారాలను ఏర్పాటు చేయించడం జరుగుతుందని తెలియజేశారు. రైతులకు విద్యుత్ అంతరాయం కలగకుండా గ్రామాలలో ఉన్న విద్యుత్ లైన్మెన్లు చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని సూచించారు. ఎక్కడైతే విద్యుత్ సమస్య ఉందో అక్కడ వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, విద్యుత్ శాఖ ఏఈ సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, ఉప సర్పంచ్ తిరుపతి గౌడ్, వార్డ్ మెంబర్ రామస్వామి, విద్యుత్ కాంట్రాక్టర్ షరీఫ్, లైన్మెన్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం

## - గుంజ్ స్వచ్ఛంద సంస్థ రమేష్ ముదిరాజ్



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడమే నా లక్ష్యం అని గుంజ్ స్వచ్ఛంద సంస్థ రమేష్ ముదిరాజ్ తెలిపారు. శనివారం మండలంలో ఉన్న కన్నయ్యపల్లి గ్రామపంచాయతీలో ఉన్న నిరుపేదలకు నిత్యవసర వస్తువులతోపాటు దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ గ్రామాలలో ప్రజలకు నిరంతర మండలాలలో ఉంది ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని తెలియజేశారు. అదేవిధంగాప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు ,స్కూల్ బ్యాగులు అందజేశానని గుర్తు చేశారు. నిరుపేదలను ఆదుకోవడమే నా లక్ష్యమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో, గ్రామస్తులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలు ప్రారంభం



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో శనివారం జాతర మైదానం నందు సీఎం కప్పు క్రీడలు ప్రారంభించినట్లు మండల విద్యాధికారి బాలరాజు మండల పరిషత్ అధికారి శ్రీపాద తెలిపారు. ఈ సందర్భంగా కబడ్డీ పోటీలను ప్రారంభించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఐక్యమత్యాన్ని చాటి చెబుతాయని ఆయన తెలిపారు. మండల తాసిల్దార్ షేక్ చాంద్ పాషా, ఎంపీవో శ్రీరామ్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు సంతోష, రవికుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సీఎం కప్పు క్రీడలతో గ్రామీణ యువతకు క్రీడా దిశానిర్దేశం

## - ముఖ్యఅతిథిగా సర్పంచ్ బెట్టరి రేణుక నాగరాజు




**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం జవీ ఙఖూ-2 మండల స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో నిర్వహించిన ఈ పోటీల్లో కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో, అథ్లెటిక్స్ విభాగాలు చోటు చేసుకున్నాయి. మండలంలోని చంద్రకల్, సాతాపూర్, పెద్దకర్పాముల, పెద్దకొత్తపల్లి, దేవుని తిరుమలాపూర్ పాఠశాలలోని 182 విద్యార్థులు మండలంలోని అనేక గ్రామాల నుంచి వచ్చిన యువతి యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను ఉత్సవ వాతావరణంలో జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పెద్దకొత్తపల్లి గ్రామ సర్పంచ్ బెట్టరి రేణుక నాగరాజు మాట్లాడుతూ, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక బలాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదగాలంటే ఇలాంటి పోటీలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న జవీ ఙఖూ గ్రామీణ యువతకు గొప్ప వేదికగా మారిందని, క్రీడల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి మూలస్తంభాలని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడలకు ప్రాధాన్యం ఇస్తే ప్రతిభావంతులు వెలుగులోకి వస్తారని, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. జవీ ఙఖూ ద్వారా ప్రతిభను గుర్తించి తదుపరి స్థాయికి తీసుకెళ్లే అవకాశం లభిస్తోందని చెప్పారు. పిడి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేయాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని విభాగాల్లో క్రీడాకారులు ప్రదర్శించిన ప్రతిభ అభినందనీయమని పేర్కొని, న్యాయమైన ఎంపిక ప్రక్రియ ద్వారా అర్హులైన క్రీడాకారులను తదుపరి తాలూకా స్థాయి పోటీలకు పంపిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని పోటీల విజయానికి తోడ్పడ్డారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు తాలూకా స్థాయి పోటీలకు అర్హత సాధించనుండగా, జవీ ఙఖూ--2 గ్రామీణ యువతకు క్రీడా భవిష్యత్తుపై కొత్త ఆశలను నింపిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల పిఈటిలు, విద్యార్థులు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# యువత కోసం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేష్ రావు ముందడుగు

## - ముష్టిపల్లిలో పాఠశాల ఆటస్థల శుభ్రతకు చొరవ

## - కృతజ్ఞతలు తెలిపిన గ్రామ యువకులు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామంలో పాఠశాల ఆటస్థలాన్ని గ్రామ యువత వినియోగానికి అనుకూలంగా శుభ్రం చేయించడం అభినందనీయంగా నిలిచింది. బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వేనేపల్లి గణేష్ రావు యువత కోరిక మేరకు తక్షణమే స్పందించి, సొంత ఖర్చులతో ఆటస్థలాన్ని శుభ్రం చేయించారు. ఆటస్థలం పరిశుభ్రంగా మారడంతో గ్రామ యువత, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. యువకులు, విద్యార్థులుక్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను మెరుగుపరుచుకునే అవకాశం లభించిందని వారు తెలిపారు. క్రీడల ద్వారా యువత మానసికంగా, శారీరకంగా దృఢత్వాన్ని పెంపొందించుకుని ఉద్యోగాలు, జీవిత లక్ష్యాల్లో రాణించాలి అని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గణేష్ రావు మాట్లాడుతూ గ్రామ యువత అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం. క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లప్పుడూ ముందుంటాం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా యువతకు ఉపయోగపడే కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ యువకులు తదితరులు పాల్గొని ఆటస్థల శుభ్రత పనులను విజయవంతం చేశారు. గ్రామంలో క్రీడా వాతావరణం మరింత మెరుగుపడటానికి ఈ చర్య దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# సీఎం కప్ తో గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం : ఎంపీడీవో చంద్రశేఖర్

## - క్రీడలు చదువులో అంతర్భాగం : ఎంఈఓ బషీర్ అహ్మద్

## - క్రీడాకారుల ఉన్నతికి ప్రభుత్వం చేయుత

## - పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య




**లింగాల సూర్య న్యూస్ :** గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నదని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన లింగాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాలీబాల్,కబట్టి, ఖో -ఖో, ఫుట్బాల్,అఅథ్లెటిక్స్ విభాగాలలో మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న 150 మంది వివిధ క్రీడాంశాలలో పోటీలో పాల్గొన్న క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటుతూ తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించడంతో మైదానంలో కోలాహలం కనిపించింది. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడా నైపుణ్యత దాగి ఉన్న క్రీడాకారులను జాతీయస్థాయిలోకి తీసుకొని రావడానికి ఈ పోటీలు దోహదపడతాయని అన్నారు. లింగాల సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ భర్త,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య మాట్లాడుతూ క్రీడాకారుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ క్రీడాకారులు ఉన్నతికి రాష్ట్ర ప్రభుత్వం చేయూత అందిస్తున్నదని అన్నారు. ఎంఈఓ బషీర్ అహ్మద్ మాట్లాడుతూ క్రీడలు చదువులో అంతర్భాగమని అన్నారు. శారీరక దారుఢ్యానికి మానసిక వికాసానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు. క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గ స్థాయి పోటీలకు అథ్లెటిక్స్ విభాగంలో సత్తా చాటిన 10 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా కబడ్డీ 12 మందిని , ఖో -ఖో 12 మందిని, వాలీబాల్ 12 మందిని ఫూట్ బాల్ లో 15 మంది ప్రతిభ కనబరిచిన క్రీడాకారులతో ఆయా జట్లను ఎంపిక చేసి తాలూకా స్థాయి పోటీలకు పంపినట్లు వెల్లడించారు. ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ బషీర్ అహ్మద్, లింగాల ఉప సర్పంచ్ వీరాస్వామి, అప్పాయిపల్లి సర్పంచ్ విజయకృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు నల్లగొండ శ్రీనివాసులు, లింగాల, అంబటిపల్లి హై స్కూళ్ల ఫిజికల్ డైరెక్టర్లు వసంత్ కుమార్ యాదవ్, నరేందర్, పీఈటీ లు అబ్దుల్లా, కెజిబివి పద్మ తదితరులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**కల్వకుర్తి బ్రాంచ్ - 06222**

**బంగారు ఆభరణముల బహిరంగ వేలం ప్రకటన**

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ క్రింది గడువు ముగిసిన / ఎన్‌పిఎ గోల్డ్ లోన్ ఖాతాలకు బ్యాంకుకు తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలను 10-02-2026న సా॥ 4-00 గం॥లకు దిగువ జాబితా చేయబడిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఆవరణము వద్ద బహిరంగ వేలంలో విక్రయించబడును. వేలమునకు పెట్టిన ఖాతాల వివరాలు దిగువ విధముగా ఉన్నవి.

| క్ర. సం. | బ్రాంచ్ పేరు | రుణం నంబర్ | రుణగ్రహీత పేరు మరియు చిరునామా | బంగారం యొక్క గరిష్ట బరువు (గ్రాములలో) |
|---|---|---|---|---|
| 1. | కల్వకుర్తి బ్రాంచ్ 06222 | 40940004825 | కల్లూరి జానార్ధన్ రెడ్డి తండ్రి రాంరెడ్డి, గ్రా॥ బెక్కెర, పోస్ట్ వేపూర్, మం॥ కల్వకుర్తి, జి॥ నాగర్‌కర్నూల్ | 20.3 |

ఆసక్తిగల వ్యక్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కల్వకుర్తి బ్రాంచ్ పేరున బయానా రూ॥10000/- డిడి/నగదు (వాపసు చేయబడును)తో పాటు వేలంలో పాల్గొనవచ్చును. బ్రాంచ్ మేనేజర్ ఎటువంటి కారణం తెలుపకనే వేలాన్ని అంగీకరించవచ్చును / తిరస్కరించవచ్చును / వాయిదా వేయవచ్చును / రద్దు చేయవచ్చును.

తేది: 01-02-2026
ప్రదేశం : కల్వకుర్తి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
అధీకృత అధికారి

## రాయలగండి శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం వద్ద ముఖ ద్వారానికి ఎంపీ డా. మల్లు రవితో కలిసి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ





**పదర. సూర్యన్యూస్:** వండలవరిధిలోని రాయల గండి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం వద్ద కొండపై ముఖద్వారానికి నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవితో కలిసి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ భూమి పూజ చేశారు. అనంతరం కొత్తపల్లి గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆనంద్. మల్లికార్జున్. ఉప సర్పంచ్ చెట్టు కింది గోవర్ధన్. మాల మహానాడు అచ్చంపేట డివిజన్ అధ్యక్షులు కల్మల బాలస్వామి. ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీనివాసులు. జనార్ధన్. పాండు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు. అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీజీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**బాలానగర్ సూర్య :** తెలంగాణరాష్ట్ర గిరి జన ఉపాధ్యాయుల క్యాలెండర్ ఆవిష్కరణ బాలానగర్ మండలంలో టిజియుఎస్ మండల అధ్యక్షు లు కొర్ర నారాయణ, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో బాలనగర్ విద్యఅధికారి శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యారాలు యాదమ్మ, పిఆర్టీయు మండల అధ్యక్షులు దివాకర్, బాల్య ప్రధాన కార్యదర్శి, శ్వేత, రవి, రాంకిషన్, ఉషారాణి పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ముగిసిన నామినేషన్ల పరిశీలన



**సూర్య న్యూస్ /ఆత్మకూరు:** ఆత్మకూరు పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వివిధ వార్డుల నామినేషన్ల పరిశీలన శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా అధికారులు 4 సెక్టర్లు ఏర్పాటు చేసి ఒక సెక్టరు నందు రెండు మూడు వార్డులతో కలిపి దరఖాస్తుల స్వీకరణ, దరఖాస్తుల పరిశీలన కొనసాగింది. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరిని పిలిచి వారి దరఖాస్తులు సరి చేయించారు. మొత్తం 10 వార్డులకు 103 దరఖాస్తులు చేసుకోగా నేడు కొందరు స్వచ్ఛందంగా దరఖాస్తులు వెనకకు తీసుకువెళ్లినట్లు, మరికొందరు స్క్రూటీలో వైదొలినట్లు చివరికి 71 మంది బరిలో ఉన్నట్లు తెలిపారు. ఒకటో వార్డులో 8 మంది, రెండో వార్డులో 5 గురు, మూడో వార్డులో 4గురు, నాలుగో వార్డులో 8 గురు, 5వ వార్డులో 10 గురు ,ఆరో వార్డులలో 6 గురు ,ఏడవ వార్డులో 7 గురు, ఎనిమిదో వార్డులో 9 గురు, 9వ వార్డులో 4 గురు ,పదో వార్డులో 10 గురు పోటీలో ఉన్నారు. ఫిబ్రవరి 3న ఉపసంహరణకు అవకాశం కలదు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు వివేకనంద, జి.రవి ,భాను ప్రకాష్ ,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌నీ కలసిన ఎర్రవల్లి సర్పంచ్



**ఇటిక్యాల సూర్య న్యూస్:** గ్రామంలో రేషన్ బియ్యం తీసుకోడానికి ఇబ్బంది ఉందని ఎర్రవల్లి చౌరస్తాలో ఉన్న కొందరు ఎన్ హెచ్ 44 హైవే దాటాలంటే ఇబ్బంది ఉందని గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకురాగా, తక్షణమే నేడు సర్పంచ్, గ్రామపెద్దలు కలసికలెక్టర్‌కీ వినతి పత్రం అందజేయడం జరిగింది.. కలెక్టర్ సానుకూలంగా స్పందించి రెండు చోట్ల వేసే విధంగా ఆర్డర్స్ ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ అనితకృష్ణసాగర్ ,మాజీ ఉప సర్పంచ్ శ్రీమతి పద్మ వెంకటన్న, గ్రామ పెద్దలు రాగన్న రాముడు, రాముడు, ధర్మారెడ్డి, దశరథం సాగర్, బోరెల్లి కృష్ణ, ముష్టి కృష్ణ, రాజేష్, నరేష్, అనిల్, శివ, తదితరులు ఉన్నారు.

# మౌలిక వసతుల కల్పనతో గ్రామ అభివృద్ధే లక్ష్యం

**- రాంపూర్ గ్రామ సభలో సర్పంచ్ అతినారపు శివకుమార్**

**- ప్రజా సమస్య సత్వర పరిష్కారానికి గ్రామ సభలు దోహదం : ఉపసర్పంచ్ కృష్ణయ్య**



**లింగాల, సూర్యన్యూస్:** మౌలిక వసతులను కల్పించి సమస్యలను పరిష్కరించడమే తన ధ్యేయమని రాంపూర్ సర్పంచ్ అతినారపు శివకుమార్ అన్నారు. శనివారం గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి సర్పంచ్ శివకుమార్ అధ్యక్షతన రాంపూర్ గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించి ప్రణాళికలు తయారు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజాస్వామ్య పద్ధతులు గ్రామసభలు నిర్వహించి గ్రామ అభివృద్ధికి ప్రణాళికను రూపొం దిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలకు అవసరమైన కొత్త పనులు గుర్తించడంలో ప్రజలను భాగస్వాములు చేసేందుకు గ్రామసభలు దోహదపడతాయని అన్నారు. ఉప సర్పంచ్ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి గ్రామసభలు ఉపయోగపడతాయన్నారు. గ్రామ ప్రజలకు సుపరిపాలన అందించడంలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమల్లో నిర్మాణాత్మకమైన పాత్రను పోషిస్తూ ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి గ్రామ పంచాయతీ పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కృష్ణయ్య, వార్డు సభ్యులు సుధీర్ గౌడ్, కాశీం, బాలస్వామి, రఘుపతి, లక్ష్మి, బాలీశ్వరమ్మ, మన్నెమ్మ, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్, ఏఈఓ సుప్రజ, అంగన్వాడీ టీచర్ పుష్పలత వైద్య సిబ్బంది శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరానే లక్ష్యం : ఎంపీడీవో పరిణాత



పెద్దమందడి సూర్య న్యూస్ : పెద్దమందడి మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మిషన్ భగీరథ పైప్ లైన్ల నిర్వహణ లీకేజీల గుర్తింపు మరియు తక్షణ మరమ్మత్తులపై ప్రత్యేక అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు ఎంపీడీవో పరిణత ఆధ్వర్యంలో ఎంపీ ఓ పుష్పనిత్యత్వంలో జరిగిన ఈ సమావేశాన్ని మండలంలోని సర్పంచులు పంచాయతీ సెక్రటరీలు భారీగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ ఇంట్రా ఏ ఈ హరీష్ మరియు గ్రేడ్ ఏఈలు క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలపై అవగాహన కల్పించారు పైప్ లైన్లలో లీకేజీలు ఏర్పడినప్పుడు వాటిని కోరిక గతిన గుర్తించే పద్ధతులు మరమ్మత్తులు చేపట్టి విధానంపై స్పష్టమైన సూచనలు చేశారు ఎంపీడీవో పరిణత మాట్లాడుతూ గ్రామస్థాయిలో మిషన్ భగీరథ పథకం సమర్థవంతంగా అమలు కావాలంటే సంబంధిత శాఖలు అధికారుల మధ్య సమన్వయం తప్పనిసరి అని పేర్కొన్నారు ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకూడదని స్థానిక ప్రజా ప్రతినిధులు బాధ్యతయుతంగా వ్యవహరించాలని సూచించారు అనంతరం వీధి నిర్వహణలో చూపుతున్న ఎంపీడీవో ఎంపీ ఓ మరియు ఏఈలను సర్పంచులు శాలువాతో ఘనంగా సన్మానించారు గ్రామాల్లో తాగునీటి వ్యవస్థను అధికారులతో పాటు సర్పంచ్లు పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## క్రీడా మైదాన సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు ఈడిగోనపల్లి సర్పంచ్ విన్నపం



**ఐజ సూర్య న్యూస్ :** అయిజ మండలం ఈడిగోనిపల్లి గ్రామ సమీపంలోని క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ గొల్ల మంజుల, ఉపసర్పంచ్ గోవిందమ్మ శనివారం జిల్లా కలెక్టర్ సంతోష్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. వార్డు సభ్యులు, గ్రామస్తులతో కలిసి కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసిన వారు, గ్రామంలోని క్రీడా మైదానం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ క్రీడా ప్రాంగణం ప్రస్తుతం సరైన నిర్వహణ లేక పిచ్చి మొక్కలు, ముళ్ళపొదలతో నిండిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పాఠశాల విద్యార్థులు, గ్రామీణ క్రీడాకారులు ఆడుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. క్రీడా మైదానంలో పేరుకుపోయిన పొదలను తొలగించి, మైదానాన్ని చదును చేసేందుకు అలాగే అవసరమైన మౌలిక వసతుల కల్పనకు రూ. 5 లక్షల నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. గ్రామంలో నెలకొన్న ఇతర మౌలిక వసతుల సమస్యలను కూడా ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బడేసాబ్ యాదవ్, గ్రామ వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**పాలమూరు సూర్యన్యూస్:** ఫిబ్రవరి 8న వరంగల్ జిల్లా కేంద్రంలో జరుగనున్న తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాలుగవ రాష్ట్ర మహాసభల ప్రచార సామాగ్రి వాల్ పోస్టర్స్, కరపత్రాలను శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సురవరం వెంకట్రామారెడ్డి భవన్ లో ఆ సంఘం కార్యదర్శి సురేష్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఉదారవాద ఆర్థిక విధానాలు కార్మిక వర్గ సంక్షేమానికి గొడ్డలి పెట్టు లాంటిదని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో సంపద 10శాతం సంపన్న కార్పొరేట్ వర్గాల చేతిలో కేంద్రీకృతం అవుతున్నదని సంపద సృష్టించే కార్మిక వర్గం మాత్రం కటిక దారిద్ర్యంలో మగ్గుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహాసభలకు జిల్లాలోని కార్మికులందరూ తరలి రావాలని కోరారు.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిరాజు మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)నేతలు రంగన్న, బాలకోటి, యాదయ్య,అంజి పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సేవలు వినియోగించుకోవాలి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డి ఇందిర**



**పాలమూరు సూర్య న్యూస్:** ఉచితన్యాయసేవ సదుపాయాలను వినియోగించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డి ఇందిర అన్నారు. శనివారం మన్యం కొండ జాతరలో ఏర్పాటుచేసిన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ లీగల్ సర్వీసెస్ స్టాల్‌ను ఆమె ప్రారంభించారు.జాతరకు వచ్చిన భక్తులు, గ్రామ ప్రజలకు ఉచిత న్యాయ సేవలపై అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గారు లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందిస్తున్న ఉచిత న్యాయ సహాయం, లోక్ అదాలత్, మహిళలు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులకు సంబంధించిన హక్కులు, కుటుంబ సమస్యలు, భూమి వివాదాలు, గృహ హింస, చైల్డ్ మ్యారేజ్, పోక్సో చట్టం తదితర అంశాలపై వివరించారు. అదేవిధంగా పారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు న్యాయ సమస్యలపై మార్గనిర్దేశం చేయడంతో పాటు అవసరమైన వారికి లీగల్ సర్వీసెస్ అథారిటీని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫన్స్ కౌన్సిల్ శ్రీ రవీంద్ర నాయక్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ యోగేశ్వర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మల్లారెడ్డి, శివరాజ్ , పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్స్, డిడబ్ల్యుఓ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించాలి : ఎన్నికల పరిశీలకురాలు డి, రాజ్యలక్ష్మి



**కల్వకుర్తి సూర్యన్యూస్:** మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకురాలు డి, రాజ్యలక్ష్మి సూచించారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఎన్నికల ఏర్పాట్లను, నామినేషన్ సెంటర్లను పరిశీలించారు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ ను పరిశీలించి ఎన్నికలు నిర్వహించడానికి వచ్చే సిబ్బందికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఎన్నికల పరిశీలకురాలు డి, రాజ్యలక్ష్మి అధికారులను ఆదేశించారు, అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మోదుగు పూర్ణ జనార్దన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, ఎంపీడీవో వెంకట్రాములు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న స్వామీజీ



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర సాధు సంతు సంఘం అధ్యక్షులు శంకర స్వామి (వికారాబాద్) శనివారం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామీజీకి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామీజీకి దేవాలయ విశిష్టత గురించి ఆలయ చైర్మన్ వివరించారు. ఈ సందర్భంగా స్వామీజీని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పరి చిట్టెమ్మ గోపాల్, సీతారాం రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర రావు, బాబురావు, పలువురు ప్రముఖులు, శివ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## ముగిసిన మండలస్థాయి సీఎం కప్ క్రీడలు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలో రెండు రోజులపాటు నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ క్రీడలు శనివారం ముగిసినట్లు ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు. ఈ క్రీడల్లో వాలీబాల్ విభాగంలో బాలురు, బాలికలు ప్రథమ స్థానంను పోమాల క్లస్టర్ కైవసం చేసుకోగా, కబడిలో ప్రథమ స్థానం కారుకొండ బాలురు, ఎన్మన్ గండ్ల బాలికలు నిలిచారు, ఖోఖోలో ప్రథమ స్థానం నవాబుపేట క్లస్టర్ బాలురు, బాలికలు దక్కించుకున్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్మన్ హరలింగం, సర్పంచులు గీతారాణి, వెంకటేష్, సంతోష్ నాయక్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ విక్రమ్, ఎంఈఓ నాగ్యనాయక్ హాజరై గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీటీలు ఖాజా, మేరీ పుష్ప, గాయత్రి నాగరాజు, గోపాల్, అర్చన, మండలంలోని వివిధ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## మండల స్థాయిలో సీఎం కప్పు క్రీడా పోటీలు



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగు లాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి సీఎం క్రీడా పోటీలను శనివారం అధికారులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పల్లె నుంచి ప్రపంచ స్థాయి విజేతల కోసం ఈ ఆటలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సీఎం కప్పు క్రీడాలలో ముఖ్యంగా వాలీబాల్, కబడ్డీ, కోకో, ఫుట్బాల్ ఆటలు నిర్వహించడం జరిగింది. ఈ క్రీడలలో క్లస్టర్ స్థాయిలో ఉన్న అమరవాయి, ఎల్కూర్, బిజ్వారం, మల్దకల్ గ్రామాలు పాల్గొనడం జరిగిందన్నారు. ఇక్కడ సెలక్షన్ అయిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో పాల్గొనడం జరుగుతుందని వారు తెలిపారు. ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, ఎంఈఓ జి సురేష్, ఇన్చార్జి హెచ్ఎం రాజేశ్వర్ రెడ్డి, మండల సూపరిండెండెంట్ పెద్ద నరసన్న, డి వై ఎస్ ఓ కృష్ణయ్య, పిడి సుహాసిని, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, పి ఈ టి తదితరు పాల్గొన్నారు.

# ఫోటోల్లో కనిపిస్తున్న దుస్థితే సాక్ష్యం...

- శ్రీరంగపూర్‌లో జ్ఞాన మందిరం గడపలు మూసుకున్నాయా..?
- లోపల దృశ్యం మరింత దయనీయంగా ఉంది"
- చెదలు పట్టిన పుస్తకాలు, తాళం వేసిన తలుపులు,గ్రంథాలయం కాదు... ఇది అధికారుల నిర్లక్ష్యానికి మ్యూజియమా!







**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగపూర్ మండల కేంద్రంలో ఉన్న జిల్లా గ్రంథాలయ సంస్థకు చెందిన గ్రంథాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరిందని ఫోటోల్లోనే స్పష్టంగా సాక్ష్యం కనిపిస్తోంది. ఒకప్పుడు చదువు, విజ్ఞానం, అవగాహనకు నిలయంగా ఉన్న ఈ గ్రంథాలయం ఇప్పుడు తాళం వేసిన తలుపులతో, పాడుబడ్డ గోడలతో, చెదలు పట్టిన పుస్తకాలతో అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. గ్రంథాలయ భవనం ముందు భాగం చూస్తేనే దుస్థితి అర్థమవుతోందినీ అన్నారు. రంగు ఊడిపోయిన గోడలు, పగుళ్లు, తలుపులకు తాళం, లోపలికి వెళ్లే మార్గం కూడ నిర్లక్ష్యానికి గురైనట్టుగా ఉంది. జిల్లా గ్రంథాలయ సంస్థ.. గ్రంథాలయం" అనే బోర్డు మాత్రమే గర్వంగా కనిపిస్తోంది తప్ప, లోపల గ్రంథాలయ లక్షణాలే కనుమరుగయ్యాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇనుప ర్యాక్‌లపై పాత పత్రికలు, చిరిగిపోయిన పుస్తకాలు గుట్టలుగా పేరుకుపోయి ఉన్నాయి. చాలా పుస్తకాలు చెదలు పట్టి చదవలేని స్థితికి చేరాయి. శుభ్రత లేకపోవడం, గోడలపై తేమ మచ్చలు, సరైన వెలుతురు లేకపోవడం వల్ల ఇది గ్రంథాలయమా లేక గోదామా అనే అనుమానం కలుగుతోందని గ్రామస్తులు అంటున్నారు. చదువుకోవాలనే ఉత్సాహంతో వచ్చే విద్యార్థులు ఈ పరిస్థితి చూసి వెనుదిరుగుతున్నారని చెబుతున్నారు.

- సీనియర్ సిటిజన్లు ఈ దుస్థితిని చూసి కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. మా కాలంలో ఈ గ్రంథాలయం జ్ఞాన మందిరంగా అనుకునే వాళ్ళం, రోజూ పేపర్లు చదివేవాళ్లం, పిల్లలకు పుస్తకాలు అలవాటు చేసేవాళ్లం. నేడు ఆ సంస్కృతి నాశనమైపోతోంది" అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరుద్యోగ యువత మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి గ్రామంలో కనీస సౌకర్యం లేదనీ, ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోయినా, చదువుకునే వాతావరణం అయినా కల్పించాలి" అని ప్రశ్నిస్తున్నారు. గతంలో ఉన్న సర్పంచులు, ప్రజాప్రతి నిధులు, సంబంధిత అధికారులు ఎవరూ పట్టించు కోకపోవడమే ఈ పరిస్థితికి కారణమని స్థానికుల ఆరోపణ చేశారు. గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నా, శ్రీరంగపూర్‌కు మాత్రం అవి ఎందుకు చేరడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇస్తున్న నాయకులు, తర్వాత ఈ గ్రంథాలయ గడప కూడా తొక్కడం లేదని మండి పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే గ్రంథాలయ పునరుద్ధరణ చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. భవనానికి మరమ్మతులు, కొత్త పుస్తకాలు, దినపత్రికలు, ఇంటర్నెట్ వంటి మౌలిక వసతులు కల్పిస్తేనే యువత మళ్లీ చదువువైపు మొగ్గు చూపుతుందని అంటున్నారు.

- ఫోటోల్లో కనిపిస్తున్న ఈదుస్థితిఇకనైనా పాలకుల కళ్లను తెరిపించాలన్నదే శ్రీరంగపూర్ ప్రజలఆకాంక్ష. జ్ఞానం వెలిగించాల్సిన దీపం ఆర్పివేయబడకుండా, ఈ గ్రంథాలయం మళ్లీ జీవం పోసుకోవాలంటే ఇప్పుడైనా పట్టించుకునే నాథుడు కావాలని వారు గట్టిగా బీ. రమేష్, పలువురు కోరుతున్నారు.

# బింగిదొడ్డిలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ పరీక్షలు



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోని బింగిదొడ్డి గ్రామంలో శనివారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శివానంద స్వామి మాట్లాడుతూ పాడి పశువులకు బలమైన మేతతో పాటు సమీకృత దాణా, లవణ మిశ్రమాన్ని అందించడం ద్వారా పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. గ్రామాల్లో వ్యవసాయం అభివృద్ధి చెందాలంటే పశుసంపద తోడుండాలని, అప్పుడే రైతు కుటుంబాలకు ఆర్థికంగా మేలు జరుగుతుందని స్థానిక సర్పంచ్ వెంకటరాముడు పేర్కొన్నారు. ఈ శిబిరంలో భాగంగా మొత్తం 55 పశువులకు (39 ఆవులు, 16 గేదెలు) గర్భకోశ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే 93 లేగదూడలకు నట్టల నివారణ మందులు వేయడంతో పాటు, 15 పశువులకు సాధారణ చికిత్సలు అందించారు. గొర్రెల పెంపకందారులు తప్పనిసరిగా తమ జీవాలకు నట్టల మందులు తాగించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో గద్వాల సహాయ సంచాలకులు డాక్టర్ యు.ఆర్. రమేశ్, స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ కె. శంకరయ్య, ఉప సర్పంచ్ నర్సింహులు, పశుగణ సిబ్బంది సుధాకర్, కృష్ణ, గోపాలమిత్ర సూపర్ వైజర్ వంశీకృష్ణ, తిరుమలేశ, మహేష్, శ్రీకాంత్ రెడ్డి, గట్టు మూర్తి మరియు గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

# పట్టణంలోని వృద్ధాశ్రమం, బాలసదనంలను తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి





**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట పట్టణంలోని బారం బావి దగ్గర ఉన్న వృద్ధాశ్రమం, బాలసదనంలను నారాయణపేట జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్ శనివారం అకస్మాత్తుగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ అనాథ పిల్లలని, వృద్ధులని సొంతపిల్లల మాదిరిగా చూసుకోవాలని తెలిపారు. హాజరు పట్టికను పరిశీలించి, అందరూ ఉన్నారా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని. ఆశ్రమ నిర్వాహకులకు న్యాయమూర్తి ఆదేశించారు. తదుపరి వృద్ధుల, బాలల ఆశ్రమాలలో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ వృద్ధులకి మరియు పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా సంబంధిత అధికారికి వెంటనే తెలియజేయాలని తదుపరి సిబ్బంది వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను, దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత మరియు త్రాగు నీరు, పరిశుభ్రత, రిజిస్టర్లను, సీసీటీవీ ఫుటేజ్ లను, మూవ్మెంట్ రిజిస్టర్స్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్స్ తీసుకుంటున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదా తగిన రిజిస్టర్లు పరిశీలించారు. వచ్చిన సరుకులు, రైస్ క్వాంటిటీ రిజిస్టర్ లో వ్రాస్తున్నారా, డైలీ డైరీ, రిజిస్టటర్స్, గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చిన మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా, ప్రతి రోజు కూరగాయలు ఫ్రెష్ గా కొనుగోలు చేయమని సిబ్బందికి ఆదేశించారు. టాబ్లెట్స్, సిరాఫ్ లు ఎక్సపైరీ డేట్ లను చెక్ చేశారు. మౌలిక వసతులైన బెడ్ షీట్స్, రూమ్స్, బాత్రూమ్, వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. లైట్స్ మరియు ఫాన్స్ వర్కింగ్ లో ఉన్నాయ చూసారు, ఏలాంటి వస్తువులు తీసుకున్న తగిన బిల్లులు తీసుకొని రిజిస్టర్ లో ఎంటర్ చేయాలన్నారు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాత్రూమ్స్, బెడ్ రూమ్స్ క్లీన్గా ఉంచాలన్నారు. పిల్లలకు మరియు వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. సొంత బంధువులు గాని మిగతా ఇంకెవరైనా ఉన్నారా అలాగే పిల్లలు మరియు వృద్ధుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడుతూ చలికాలం గనుక సీజనల్ వ్యాధులు రాకుండా పిల్లలని, వృద్ధులని జాగ్రత్తగా చూసుకోవాలనీ అలాగే 24 గంటలూ అందుబాటులో ఉండి వాళ్లకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సిబ్బందినీ ఆదేశించారు.

## చెన్నపరావుపల్లిలో పౌర హక్కులపై అవగాహన

**- ముఖ్యఅతిథిగా హాజరైన తాహా ల్దారు శ్రీనివాసులు ఎస్ఐవి సతీష్**



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండల పరిధిలోని చెన్నాపురావుపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రెవెన్యూ, పోలీస్, సామాజిక సంక్షేమం, పంచాయతీ రాజ్ శాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటస్వామి, తహసిల్దార్ శ్రీనివాసులు, ఎస్సై వి. సతీష్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించబడినవని, వాటిని తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామాభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని, హక్కులతో పాటు బాధ్యతలు కూడా గుర్తుంచుకోవాలన్నారు. తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రభుత్వం పౌరుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నదని, అర్హులైన ప్రతి ఒక్కరూ వాటిని పొందాలని సూచించారు. హక్కుల విషయంలో ఎవరూ మోసపోకూడదని, ఏ సమస్య వచ్చినా సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఎస్సై వి. సతీష్ మాట్లాడుతూ, చట్టం అందరికీ సమానమని, ప్రజలు చట్టాలను గౌరవిస్తూ శాంతియుతంగా జీవించాలని కోరారు. సామాజిక సమతా, న్యాయం పరిరక్షణలో పోలీస్ శాఖ ఎప్పుడూ ప్రజలతో పాటు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గద్దర్ 78వ జయంతి వేడుకలు



**పదర. సూర్య న్యూస్ :** ప్రజా యుద్ధనౌక గద్దర్ 78వ జయంతి వేడుకలను ప్రజలు శనివారం నాడు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మన్ననూర్ లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి . అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గద్దర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ గద్దర్ తన జీవితం మొత్తం ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చి అమలయ్యే విధంగా నిరంతరం శ్రమించాడని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు మంజుల రాజారామ్. ఉప సర్పంచ్ రమణ గౌడ్. మాజీ వైస్ ఎంపీపీ శోభ. వెంకటరమణ. ఆనంద్. ఎల్ల స్వామి. పాండు. తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి: సిఐటియు పిలుపు



**ఐజ సూర్య న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వి.వి. నరసింహ పిలుపునిచ్చారు. శనివారం ఐజ మండల కేంద్రంలో సమ్మెకు సంబంధించిన బుక్‌లెట్లను నాయకులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చాక కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. పాత కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం వల్ల కార్మికులకు కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు కరువవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, దాని స్థానంలో విబి జీరాంజీ పథకాన్ని తీసుకురావడం వల్ల కూలీలు తిరిగి వలస బాట పట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యుత్ చట్టం, విద్యుత్ సవరణ బిల్లుల ద్వారా రైతాంగాన్ని కార్పొరేట్ సంస్థల చేతుల్లో పెట్టి, బ్లాక్ మార్కెట్ వ్యవస్థకు బలి చేస్తున్నారని విమర్శించారు. దేశానికి వెన్నెముకగా ఉన్న ఎల్ఐసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థల వాటాలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం దుర్మార్గమన్నారు. నిత్యావసర ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్య, విద్య మరియు వైద్యం ప్రైవేటీకరణ వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఈశ్వరు, మండల నాయకులు సవారి వీరేష్, భీమన్న, నాగరాజు, మల్లకల్లు నాయకులు వీరేష, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కార్మికులు, రైతులు, ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని వారు కోరారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న కార్మికుల సమ్మె.

**- ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి సమ్మె నోటీస్.**



**అచ్చంపేట సూర్య న్యూస్ :** కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతుల సహకారమిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12వ తేదీన కార్మికుల సమ్మె ఉందని సమ్మెకు సంబంధించిన నోటీసులు కార్మిక సంఘం సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే గాక రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేస్తుందని, ఒక వైపున ప్రజా సంక్షేమం వల్లిస్తూనే 11 సంవత్సరాల పాలనలు కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రాయితులు ఇచ్చిందని, చివరికి ప్రభుత్వ రంగ సంస్థలను అదాని అంబానీ వంటి బడా పెట్టుబడి దారులకు కట్టబెడుతుందని, ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోళ్లను అమలు విద్యుత్ సవరణ చట్టం విత్తన బిల్లు వివిజి రాంజీ చట్టం, భీమారంగంలోనికి 100% విదేశీ పెట్టుబడులకు అనుమతి రంగంలోని ప్రైవేట్ కంపెనీలకు అనుమతిస్తూ అనుచట్టం చేస్తుందని వీటికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక సంఘాలన్నీ కూడా సిఐటియు మరియు రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెలో రాష్ట్రవ్యాప్తంగా కూడా పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కార్మికులను పిలుపునిచ్చారు అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమ్మెకు అధికారులు కార్మికులకు సహకరించాలని ఒక్కరోజు పని స్వచ్ఛందంగా వదులుకొని సమ్మెను విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరికగా తెలియజేయాలని అప్పుడే మన హక్కులు కాపాడబడతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు బాలస్వామి, ఏమయ్యఓ నాసరయ్య, విష్ణు, వర్కర్లు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.


## రెండవ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ ను తిరస్కరించాలనిఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి




**నాగర్ కర్నూల్, సూర్య న్యూస్:** నాగర్ కర్నూల్ మునిసిపల్ ఎన్నికలలో రెండవ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పి శ్రీనివాసులు నామినేషన్ పత్రాలను అసంపూర్తిగా దాఖలు చేశారని దానిని ఎన్నికల అధికారులు గుర్తించి ఆయన నామినేషన్ ను తిరస్కరించాలని కోరుతూ బిఆర్ఎస్ అభ్యర్థి తిమ్మాజీపేట పాండు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి శనివారం ఉదయం ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాసులు ప్రభుత్వ వాటాదనంతో కొనసాగుతున్న నాగర్ కర్నూల్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో సీఈఓ గా విధులు నిర్వహిస్తూ రాజీనామాలు ఆమోదించకుండానే ఎన్నికల నామినేషన్ దాఖలు చేశారని దానిని నిశితంగా పరిశీలించి తిరస్కరించాలని కోరారు. ప్రతినెల విధినిర్వహణలకు గాను 45 వేల రూపాయల వేతనం పొందుతున్నారని బ్యాంకుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు మరియు ఆడిట్ రిపోర్ట్ బ్యాంకు ఖాతా నివేదికలను సమర్పించిన అనంతరమే రాజీనామా ఆమోదిస్తారని ఎన్నికల అధికారికి వివరించారు సదరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నిబంధనలకు విరుద్ధంగా బ్యాంకు ఖాతాలను అధికారులకు సమర్పించి రాజీనామా ఆమోదించకుండానే నామినేషన్ దాఖలు చేయడం ఆమోదించిన రాజీనామా ప్రతిని నామినేషన్ పత్రంలో జతపరచవలసి ఉంటుందని ఇవేవీ లేకుండా నే దాఖలు చేసిన నామినేషన్ ను తిరస్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. తమ ఫిర్యాదు పై ఎన్నికల రిటర్నింగ్ అధికారులు సరైన సమాధానం తెలపడం లేదని నామినేషన్ తిరస్కరించకపోతే జిల్లా ఎన్నికల అధికారికి మరియు రాష్ట్ర ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు.

## తహసిల్దార్ జాకీర్ అలీ సేవలు రెవెన్యూ శాఖకు స్ఫూర్తిదాయకం

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**






**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** తెలకపల్లి తాహాసిల్దార్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన జాకీర్ అలీ రెవెన్యూ శాఖలో ప్రజలకు నిర్విరామంగా, సుదీర్ఘకాలంగా అందించిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం తెలకపల్లి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జాకీర్ అలీ పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రజలు జాకీర్ అలీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ అనివార్యమని, అయితే రెవెన్యూ శాఖలో సుమారు 40 సంవత్సరాల పాటు క్రమశిక్షణతో విధులు నిర్వహించి ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపు పొందడం గర్వకారణమన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో 20 సంవత్సరాలు, నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో 10 సంవత్సరాల పాటు కలెక్టరేట్ ఏవోగా, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్‌గా వివిధ హోదాల్లో జాకీర్ అలీ విశేష సేవలు అందించారని తెలిపారు. ముఖ్యంగా కలెక్టరేట్‌లో పనిచేసిన కాలంలో వివిధ ఎన్నికల నిర్వహణతో పాటు కోర్టు కేసులను సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. రెవెన్యూ శాఖలో సుదీర్ఘకాలం పనిచేసినప్పటికీ ఎలాంటి ఆరోపణలు లేకుండా మచ్చలేని సేవలందించడం జాకీర్ అలీని శాఖకు ఆదర్శంగా నిలిపిందన్నారు. తెలకపల్లి తాహసిల్దార్‌గా ఏడాదిన్నర కాలంగా పనిచేసిన సమయంలో మండలం నుంచి ఒక్క చిన్న ఫిర్యాదు కూడా తన దృష్టికి రాలేదని కలెక్టర్ పేర్కొన్నారు. జాకీర్ అలీ అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. వారి భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ రిటైర్మెంట్ రిలీవింగ్ ప్రొసీడింగ్స్‌ను కలెక్టర్ అందజేశారు. అనంతరం జాకీర్ అలీ ని శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్, నాగర్‌కర్నూల్ ఆర్డీఓ సురేష్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, నాగర్‌కర్నూల్ తాహసిల్దార్ తబితారాణి, స్టేట్ గెజిటెడ్ అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు ఖాజా మైనుద్దీన్, జాకీర్ అలీ కుటుంబ సభ్యులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ జీబ్రా దినోత్సవం

**- రోడ్డు మార్గంలో జీబ్రా చారలు పాటిస్తే ప్రమాదాలు జరగవు**



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** ప్రభుత్వ ఎస్టిఆర్ మహిళా డిగ్రీ) అటానమస్ కళాశాలలో జంతుశాస్త్ర విభాగంఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ జీబ్రా) దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ అమీనముంతాజ్జహాన్ మాట్లాడుతూ ,జీబ్రాలు ఆఫ్రికా ఖండానికి ప్రత్యేకమైన అడవి జంతువులు వాటి ప్రత్యేకమైన నలుపు–తెలుపు గీతలు ప్రకృతిలో ఒక అద్భుతమైన సృష్టిగా నిలుస్తాయి. పర్యావరణ సమతుల్యతను కాపాడడంలోజీబ్రా) ల పాత్ర ఎంతో కీలకం, అయితే అడవుల నాశనం, అక్రమ వేట, వాతావరణ మార్పుల కారణంగా జిబ్రా)ల సంఖ్య రోజు రోజుకు తగ్గిపోతుంది. ఈ నేపథ్యంలో జిబ్రాల సంరక్షణకు మనందరిలో అవ గాహన కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అంటూ ఈ సందర్భంగా పర్యావరణ ప్రేమికులు, విద్యార్థులు, యువత జీబ్రా ల రక్షణకు ముందుకు రావాలని, అడవులను కాపాడాలని, వన్య ప్రాణుల సంరక్షణపై బాధ్యతగా వ్యవహరించాలని, జీబ్రా)లను కాపాడితేనే ప్రకృతి సమతుల్యత నిలుస్తుంది ఇది మన అందరి భాధ్యత అంటూ మాట్లాడారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. పద్మ అనురాధ మాట్లాడుతూ ,జీబ్రా శరీర వర్ణం అంత గంభీరంగా ఉన్నా తగు సమయాల్లో అస్పష్టంగా ఉండి రక్షణకు ఆస్కారం ఇస్తుంది. రోడ్డ అంచులా మలుపుల్లో రహదారి శాఖవారు తెలుపు నలుపు రంగులు వేసిన రాళ్లను పాతి ఉంచడం వలన అవి తొందరగా కనిపించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారిస్తాయి అంటూ మాట్లాడారు. అదేవిధంగా ఐ.క్యూ.ఎ.సి. కో– ఆర్డినేటర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. జె. శ్రీదేవి మాట్లాడుతూ ,అంతర్జాతీయ జీబ్రా) దినోత్సవం మన గ్రహం మీద ఉన్న అద్భుతమైన జీవ వైవిధ్యాన్ని మరియు దానిని రక్షించాల్సిన మన భాధ్యతను గుర్తు ఉన్నాయన పోటీలలో గెలుపొందిన అఖిల, బి. జడ్.సి. యస్ ప్రథమ బహుమతి, మదిహ, బి. జడ్. సి. ఫైనల్ ఇయర్, ద్వితీయ బహుమతి, అఫీఫా. యం.జడ్.ఎ.ఎన్, సెకండ్ ఇయర్, తృతీయ బహుమతి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర అధ్యాపకులు జె. స్వాతి, బి.శ్రీ)లత, అదిబాతాజ్, డాక్టర్. సి.హెచ్. శివప్రసాద్, యం, వెంకటరమణ మూర్తి పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం



పదర. సూర్యన్యూస్: రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరమవు తాయని శనివారం నాడు అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూర్ గిరిజన గురుకుల పిటిజి విద్యార్థులు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అతివేగం ప్రమాదకరమని. నిదానమే ప్రధానమని . మద్యం సేవించి వాహనాలు నడప రాదని. హెల్మెంట్ ధరించి వాహనాల నడపాలని రోడ్డుపైన నడిచేవారు గమనించి రోడ్డు దాటాలని తదితర నినాదాలు చేసుకుంటూ గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిమ్మల పద్మావతి. వైస్ ప్రిన్సిపాల్. రాధా బాయ్. ఉపాధ్యాయులు వేణుగోపాల్. ప్రశాంత్. తదితరు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు



మిడ్జిల్ సూర్య న్యూస్ : ప్రజా యుద్ధనౌక గద్దర్ 78వ జయంతిని మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం ఆవరణలో గద్దరు జయంతి సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ ప్రజా ఉద్యమకారుడు, ప్రజాకవి, గాయకుడు, యుద్ధనౌక గద్దర్ యొక్క పోరాట పటిమా ప్రజలను ఎంతో చైతన్యం చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో బాలయ్య, శంకర్, జంగయ్య, దేవయ్య, జహీర్, ఉస్మాన్, అలివేలమ్మ కృష్ణయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పొలం వద్ద వ్యక్తి అనుమానాస్పద మృతి



మిడ్జిల్ సూర్య న్యూస్: వ్యవసాయ పొలం వద్ద అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని బైరంపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు గ్రామస్తుల కథనం ప్రకారం మిడ్జిల్ మండలంలోని బైరంపల్లి గ్రామంలో గొడుగు జంగయ్య (44) శుక్రవారం సాయంత్రం వ్యవసాయ పొలం పనులకు అని వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు అతని నీ వెతుక్కుంటూ శనివారం తెల్లవారుజామున వ్యవసాయ పొలం దగ్గరకు వెళ్లి చూడగా జంగయ్య అప్పటికే చనిపోయి పడి ఉన్నాడు. మృతునికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. జంగయ్య మృతి అనుమానాస్పదంగా ఉన్నట్లు సమాచారం ?. ఇతని మృతి పట్ల ఎవరి నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## అఖిల్ హైమద్ శేషాజీవితం సంతోషంగా ఉండాలి



కోయిలకొండ సూర్య న్యూస్: పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అఖిల్ హైమద్ కుటుంబ సభ్యులతో కలిసి ఆయన శేషా జీవితం సంతోషంగా గడపాలని సర్పంచ్ సుజాత ఆనంద్ తెలిపారు. శనివారం మండల కేంద్రమైన కోయిలకొండలో జిల్లా పరిషత్ హై స్కూల్ విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు మమ్మద్ అఖిల్ అహ్మద్ పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ కృష్ణయ్య హాజరయ్యారు. అంతకుముందు పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయుని శాల్వాలతో పూలదండలతో ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమంలో, రిటైర్డ్ ఎంఈఓ వెంకటా జీ, రిటైర్డ్ టీచర్ నర్సింలు, వార్డు మెంబర్లు నాగేష్ ,భరత్, రాజు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



గండీడ్ మేజర్ న్యూస్: రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గండీడ్ సర్పంచ్ భగవంతు రెడ్డి అన్నారు. గండీడ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది,గ్రామస్తుల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భగవంతు రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎర్రగట్టు ఆంజనేయ స్వామి ఆలయాన్ని అభివృద్ధి పరుచుకుందాం



సూర్య, వనపర్తి ప్రతినిధి : వనపర్తి మండలం కాశీంనగర్ శివారులోని ఎర్రగట్టు పై వెలసిన ఆంజనేయ స్వామి ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచినందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తానని వనపర్తి ఎమ్మెల్యే.మేఘారెడ్డి పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ పూర్తయిన రెండవ వారం త్రయోదశి రోజున గుట్ట పైన గల ఈ ఆంజనేయ స్వామి వారికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.గుట్ట పైకి వెళ్లేందుకు దారి ప్రమాద భరితంగా ఉందని గుట్ట పైకి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు.అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన వచ్చే ఏడాది నాటికి గుట్ట పైకి రహదారి నిర్మాణం చేపట్టడమే కాకుండా ఆయన ఆలయ అభివృద్ధి ఎల్లవేళల కృషి చేస్తానని చెప్పారు.కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పీటిసి గొల్ల వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాక్య ఆదిత్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పెద్దలు మహిళలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విషతుల్యమైన ఆహారం తీసుకోవడం వల్లే విద్యార్థినులకు అస్వస్థత

## నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.

విద్యార్థినులను పరామర్శించిన రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు అభిలాష్ రావు



సూర్య, వనపర్తి ప్రతినిధి : కొత్తకోట మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ హాస్టల్ నందు కుళ్ళిన కూరగాయలు, నాసిరకం వంటకాలతో విద్యార్థులకు ఆహారం అందించడం వల్ల విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్ అయిందని రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు అభిలాష్ రావు ఆరోపించారు.ఫుడ్ పాయిజన్ గురై జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను ఆయన పరామర్శించారు.ప్రభుత్వం కుట్రపూరితంగా బడుగు బలహీన,మైనారిటీ హాస్టల్స్ పట్ల నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నదని ఆరోపించారు.పరామర్శించిన వారిలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,వామన్ గౌడ్,విశ్వేశ్వర్, ప్రశాంత్,హేమంత్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## కడుపునొప్పి భరించలేక గడ్డి మందు తాగి వ్యక్తి మృతి



సూర్య ఉండవెల్లి న్యూస్ : మండల పరిధిలోని చిన్న అందాల పాడు గ్రామంలో గొల్ల రామ్మోహన్ సన్నాఫ్ చిన్న నరసింహ వయసు 27 సంవత్సరాలు. అనారోగ్య రీత్యా హైదరాబాదులో నిమ్స్ ఆస్పత్రిలో ఆపరేషన్ చేసుకొని ఇంటికి వచ్చిన అనంతరం కడుపునొప్పితో బాధపడుతున్న రామ్మోహన్ ఏడు సంవత్సరాల నుంచి బాధ భరించలేక. 23వ తేదీ నాడు గడ్డి మందు తాగి పడిపోగా సమీపంలోని వాళ్లు బంధువులు కలిసి అలంపూర్ చౌరస్తాలోని ఆసుపత్రికి చికిత్సల నిమిత్తం తరలించారు. అక్కడ వైద్యుల సలహా మేరకు కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా అనంతరం శుక్రవారం నాడు ఉదయం 11 గంటల సమయంలో మృతి చెందినట్లు ఎస్సై శేఖర్ తెలిపారు. పెదనాన్నల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.15 సంవత్సరాల క్రితమే తల్లిదండ్రులు కోల్పోయిన గొల్ల రామ్మోహన్. పెదనాన్నలు పెంచి పోషించినట్లు వారు తెలిపారు.

## శ్రీ జమ్ములమ్మ అమ్మవారి సన్నిధికి చేరిన పాదయాత్ర మండలి



గద్వాల సూర్య న్యూస్ : కర్ణాటక రాష్ట్రం, ఇల్కల్ గ్రామానికి చెందిన శ్రీ జమ్ములమ్మ పాదయాత్ర మండలి భక్తులు ప్రతి సంవత్సరం మాదిరి గానే జాతర పౌర్ణమి సందర్భంగా ఇల్కల్ గ్రామము నుండి దాదాపుగా 250 కిలోమీటర్లు సుమారు 120 మంది భక్తులు 7 రోజులుగా పాదయాత్ర చేసి ఈ రోజు గద్వాల్ శ్రీ జమ్ములమ్మ అమ్మవారి సన్నిధికి చేరుకొన్నారు. ఇది వారికి 13 వ సంవత్సరం పాదయాత్ర, పాదయాత్ర మండలి సభ్యులందరికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వుండాలని కోరుకుంటున్నట్లు కార్యనిర్వాహణాధికారి ఆర్.పురేందర్ కుమార్ తెలియజేశారు.

## సీఎం కప్పు పోటీలు మండల స్థాయిలో



సూర్య ఉండవెల్లిన్యూస్: తెలంగాణ సీఎం కప్పు పోటీల్లో మండల స్థాయిలోనూ ఆటలు పోటీలు అధికారులు నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు స్థానికులు ఆటలు పోటీల కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతియువకులకు ఆటల నైపుణ్యం పెంపొందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఆటలు పూటల కార్యక్రమాన్ని నిర్వహించడం కొనసాగుతున్నట్లు తెలిపారు. ఆటలు పోటీల కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఏ తిరుపతన్న, మండల విద్యాధికారి ఎస్తేరమ్మ ఆయా పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ ఆటల పోటీల్లో కబడ్డీ కోకో వాలీబాల్ రన్నింగ్ తదితర అంటే కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో సర్పంచ్ నాగరాజు రైతు సంఘం సభ్యులు స్థానికులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన రాజోలి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్‌లు గ్రామ అభివృద్ధికొరకు వినతి పత్రం



రాజోలి సూర్య న్యూస్: జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రము మరియు రాజోలి గ్రామ ప్రజల అవసరాలు, రవాణా సమస్యలు, భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని సిక్స్ లైన్ ఎక్కి--దిగే రోడ్డు సౌకర్యం, అలాగే ఇతర ముఖ్య గ్రామ అభివృద్ధి పనుల కోసం గ్రామ సర్పంచ్ సి.గంగిరెడ్డి ఉప సర్పంచ్ ఎం.సంధ్య శ్రీరామ్ రెడ్డి జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ సమస్యలపై కలెక్టరుకు వినతి పత్రం అందజేశారు. రాజోలి గ్రామం అభివృద్ధి సిక్స్ లైన్ రోడ్డు ఎక్కి దిగే సౌకర్యం వస్తే గ్రామానికి రాకపోకలు సులభం వ్యాపార, ఆర్థిక అభివృద్ధికి కొత్త దారులు గ్రామాభివృద్ధి పనులు సదుపాయాలు మెరుగుదల యువతకు అవకాశాలు వస్తాయని సి.గంగిరెడ్డి ఎం.సంధ్య శ్రీరామ్‌రెడ్డిలు అభిప్రాయ పడ్డారు.

## మండల స్థాయి సీఎం కప్ పోటీలలో పాల్గొను క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకోవలి ఎంపీడీవో కృష్ణమోహన్

ధరూర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలో మండల స్థాయి సీఎం కప్ పోటీలు ఫిబ్రవరి మూడవ(3-2-2026) తేదీ నా జిల్లా పరిషత్ హై స్కూల్ (గ్రౌండ్) ధరూర్ నందు నిర్వహించబడును కబడ్డీ, కో కో,వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలలో పోటీలు నిర్వహించబడును ఈ పోటీలలో ధరూర్ మండలంలోని రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు మాత్రమే పాల్గొనవలసి ఉంటుంది పోటీలలో పాల్గొనడానికి వచ్చేటప్పుడు రిజిస్ట్రేషన్ ఫామ్ తప్పకుండా తీసుకురావాలి అని ఎంపీడీవో తెలియజేశారు.మూడవ తేదీ ఉదయం 9 గంటలకు పి.డి శ్రీనివాసులు కు రిపోర్ట్ చేయవలసిందిగా తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె




**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో శనివారం సిఐటియు మండల కార్యదర్శి జోషి ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు మధ్యాహ్న భోజనం కార్మికులు ఫీల్డ్ అసిస్టెంట్లు అందరు కలిసి ఈనెల 12న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని ఎంపీడీవో మరియు పిహెచ్సి ఎంఈఓ ఆఫీసులలో నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కొడ్లను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు.దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో జరిగే ధర్నాలో అన్ని రంగాల కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## అంబత్రయ ఆలయాన్ని సందర్శించిన కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణ పేట జిల్లా లోని ఉట్కూర్ మండలంలోని బిజ్వర్ గ్రామంలో వెలసిన ఆదిత్య పరశ్రీ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రెండవ తేదీ నుండి ఉత్తనూరులో మండల స్థాయి ముఖ్యమంత్రి క్రీడల పోటీలు



**ఐజ సూర్య న్యూస్ :** గ్రామీణ క్రీడాకారులలోని ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి క్రీడా పోటీలు ఫిబ్రవరి 2 నుండి 3వ తేదీ వరకు జరగనున్నాయి. అయిజ మండల పరిధిలోని ఉత్తనూరు గ్రామ ఎన్.టి.ఆర్ క్రీడా ప్రాంగణంలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడలలో పాల్గొనేందుకు ముందస్తుగా పేర్లు నమోదు చేసుకున్న వారు మాత్రమే అర్హులని ఆయన స్పష్టం చేశారు. మండల స్థాయి ఎంపికలు ఆ రోజే జరుగుతాయని, క్రీడాకారులు తమ నమోదు పత్రాల నకలు (జిరాక్స్) వెంట తీసుకురావాలని సూచించారు. ఈ పోటీలలో ప్రధానంగా కబడ్డీ, ఖోఖో, వాలిబాల్ మరియు పరుగు, దూకడం వంటి అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించనున్నారు. 14, 16, 18 మరియు 20 ఏళ్ల లోపు వయస్సు గల బాలబాలికలు, యువతీ యువకులు వివిధ విభాగాలలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించవచ్చు. క్రీడాకారులు సోమవారం ఉదయం 9 గంటల కల్లా ఉత్తనూరు క్రీడా ప్రాంగణానికి చేరుకుని తమ పేర్లను నివేదించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోరారు. మండలంలోని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్ అధికారుల బృందం తో కలెక్టర్ భేటీ



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్ ఎంసీఆర్ హెచ్ ఆర్ డీ శిక్షణ కేంద్రం, హైదరాబాద్ నుంచి వచ్చిన అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ భేటీ అయ్యారు. ఆ అధికారుల కోసం 8వ ఫౌండేషన్ కోర్సు లో భాగంగా ఈ నెల నుంచి 31 వరకు విలేజ్ విజిట్ కార్యక్రమం నిర్వహించారు. వారం రోజుల పాటు అధికారులు 4 బృందాలుగా ఏర్పడి జిల్లాలో ఎంపిక చేసిన నాగిరెడ్డి పల్లి( మద్దూరు),సింగారం ( నారాయణ పేట మండలం) మరికల్, ఉట్కూర్, దామర గిద్ద మండల కేంద్రాలతో పాటు నారాయణ పేట మున్సిపాలిటీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై సోషల్ ఎకనామిక్ అండ్ డెవలప్ మెంట్ స్కీమ్ సర్వే నిర్వహించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆ అధికారుల బృందం తో కలెక్టర్ భేటీ అయి, సర్వే ఎలా సాగిందని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా బృందాల ముఖ్యులు తాము వారం రోజుల పాటు గ్రామాల్లో చేసిన సర్వే నివేదిక ను కలెక్టర్ కు అందజేశారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి: డీఎస్పీ నల్లపు లింగయ్య



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని డీఎస్పీ నల్లపు లింగయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి వ్యక్తిగత బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు శనివారం రోడ్డు భద్రత మాసోత్సవాలు--2026 సందర్భంగా జిల్లా కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణే ముఖ్య లక్ష్యంగా నెల రోజుల పాటు రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ రూల్స్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాలను రోడ్డు రవాణా శాఖ అధికారులు, జిల్లా పోలీస్ శాఖ సంయుక్తంగా నెల రోజులపాటు వివిధ రూపాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం గ్రౌండ్ నుండి ఓల్డ్ బస్టాండ్ మీదుగా సత్యనారాయణ చౌరస్తా వరకు భారీ అవగాహన ర్యాలీని మద్యం వద్దు ప్రాణం ముఖ్యం, హెల్మెట్ ధరిస్తే ప్రాణాలకు భద్రత, సీట్ బెల్టు కట్టుకోండి సురక్షితంగా గమ్యానికి చేరుకోండి, అధిక వేగం ప్రమాదానికి ఆహ్వానం వంటి నినాదాలు చేస్తూ ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంచడం, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను తెలియజేయడం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అనంతరం సత్యనారాయణ చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి విద్యార్థులు ప్రజలు వాహనదారులు అధికారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఘూ మెగా గాంధీ, =ఆజ ఐవీ లావణ్య, సీఐ శివశంకర్, వీఎ× బోధి శ్రీ, =ఒదీ జుజు వెంకటరమణ,ఎస్ఐలు వెంకటేశ్వర్లు, కృష్ణ చైతన్య, ాావీఎ×లు సాయి తేజ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు మాత్రమే విధులు నిర్వహించాలి - జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** నిబంధనల మేరకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారులు కీలకంగా వ్యవహరించాలి. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు సొంత ఆలోచనలను వినియోగించకుండా సమన్వయంతో, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు మాత్రమే విధులు నిర్వహించి విజయవంతమైన ఎన్నికలకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శనివారం కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు, ఓ,పి లకు శిక్షణతరగతులను నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను పూర్తిగా పారదర్శకం నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ప్రతి ఎన్నికల అధికారి ప్రతి ఎన్నికల విధుల్లో నూతనంగా పాల్గొన్నట్లే, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ఆ పుస్తకాన్ని తప్పనిసరిగా చదవాలని, ఎన్నికల సంఘం జారీ మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ఎన్నికల నిర్వహణ జరగాలన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి ఎన్నికల నిబంధనలను పూర్తిగాఅవగాహన చేసుకుని బాధ్యతాయుతంగ విధులు నిర్వర్తించాలని సూచించారు. ఫిబ్రవరి 8వ తేదీన రెండో విడత శిక్షణ తరగతులు ఆయా మున్సిపాలిటీల పరిధిలో నిర్వహించబడతాయని అదే రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వినియోగించుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఎన్నికల అధికారులు 10వ తేదీన మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కు సమయంలోనే చేరుకొని, కేంద్రాల నుండి అన్ని ఎన్నికల సాగ్రా సామాగ్రిని సరిచూసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రాలకు వెళ్లి పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ఏర్పాట్లు చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా 11వ తేదీ ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియను ప్రారంభించి, సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పోలింగ్ విధులను సక్రమంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ ప్రక్రియలు ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, టెండర్ చాలెంజింగ్ ఓట్లను ఎదురైతే వాటి వినియోగం తదితర అంశాలపై సుదీర్ఘంగా కలెక్టర్ అవగాహన కల్పించారు. ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎన్నికల సిబ్బందికి ఎదురైన సమస్యలు మున్సిపల్ ఎన్నికల్లో పునరావృత్తం కాకుండా అన్ని మంచి వసతులు కల్పించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికలను విజయవంతంగా సమర్థవంతంగా నిర్వర్తించిన ఎన్నికల పిఓలు ఓపిఓ లను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. అదే స్ఫూర్తితో రానున్న మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వర్తించి విజయవంతం చేయాలని కోరారు. ఎన్నికల అధికారులకు మాస్టర్ ట్రైనర్ డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్ నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి కలెక్టరేట్ సూపరింటెండెంట్ విజయ్ సింహ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా ద్వాదశ జ్యోతిర్లింగాల మహా శివ పూజ. నందికొల వీరభద్ర సేవ.

### - కన్నుల పండుగగా కొనసాగిన కలశం ఊరేగింపు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామంలోని ఈశ్వర్ మందిర్ లో శనివారం ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పూజ అధ్యంతం అత్యంత భక్తి శ్రద్ధలతో కన్నుల పండుగ కొనసాగింది. గురు స్వాములు శివ శ్రీ డాక్టర్ రాజ్ కుమార్ గురు స్వామి ఆధ్వర్యంలో 12 జ్యోతిర్లింగాలు ఏర్పాటు చేసి వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించి శివుడి విగ్రహానికి అభిషేకాలు, బిల్వార్చన మహా మంగళ హారతి తదితర పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం గ్రామ పురవీధుల గుండా నిర్వహించిన కలశం ఊరేగింపు వైభవంగా కొనసాగింద. కలశం ఊరేగింపు పురస్కరించుకొని దారి పొడవునా మహిళలు నిండు కుండలతో రోడ్లు శుభ్రం చేసి తమ భక్తిని చాటారు. కలిసా ఊరేగింపులో950 శివ స్వాములు పేట తుళ్ళి ఆడుతూ భక్తులను మంత్రముగ్ధులను చేశారు అనంతరం ఈశ్వర్ మందిర్ లో కొనసాగిన ద్వాదశ జ్యోతిర్లింగాల మహా శివపూజలో గవినోల డాక్టర్ మధుసూదన్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా శివుడి విగ్రహానికి అభిషేకాలు మహా మంగళ హారతి, బిల్వార్చన నిర్వహించారు. శివ స్వాముల ద్వాదశ జ్యోతిర్లింగాల పూజ సుమారు నాలుగు గంటల పాటు కొనసాగిన మహా పూజోత్సవం కన్నుల పండుగగా కొనసాగగా గురుస్వాములు, శివ స్వాముల ఆధ్వర్యంలో పాడిన భక్తి గీతాలు భక్తులను మంత్ర ముగ్ధులను చేశాయి. శివనామస్మరణతో జాజాపూర్ గ్రామం మార్మోగింది. మహా పూజ పురస్కరించుకొని శివ స్వాములతో పాటు భక్తులకు గత ఐదు సంవత్సరాల నుండి గవినోళ్ల డాక్టర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కొనసాగుతూ వస్తుంది సాయంత్రం ఏడు గంటలకు ఈశ్వర్ మందిర్ లో నందికోల సేవ ఎంతో అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గురు స్వామి శివ స్వాములు చెన్నకేశవరెడ్డి నవీన్ కుమార్ గౌడ్ మహేష్ గౌడ్ ఆలుగడ్డ రవి సురేష్ బుద్ధి రాకేష్ ఆనంద్ కుమార్ భక్తులు గ్రామ ఉపసర్పంచ్ లక్ష్మణ్ గవినోళ్ళ శ్రీధర్ రెడ్డి కనకప్ప శేషప్ప ఆలుగడ్డ వెంకట్ రాములు లతో పాటు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన అవసరం : తహసిల్దార్ వెంకటేష్

### - పౌరుల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి - సర్పంచ్ జంబుల శ్రీవాణి హనుమంత్ రెడ్డి



**లింగాల, సూర్య న్యూస్:** రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తాసిల్దార్ వెంకటేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వెంకటేష్ మాట్లాడుతూ పౌరులందరికీ రాజ్యాంగం సమాన హక్కులను కల్పించిందన్నారు. ప్రాథమిక చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోరుతూ సమానత్వం స్వేచ్ఛ పీడన నిరోధక హక్కుల ప్రాముఖ్యతను వివరించారు.హక్కులకు ఎలాంటి భంగం కలిగించిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్పంచ్ జంబుల శ్రీవాణి హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ పౌరుల హక్కుల పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు తమకు హక్కులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పౌర హక్కుల పరిరక్షణలో తమ పాత్రను గుర్తించుకుంటూ,పౌరుల హక్కుల సాధన కోసం పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేష్,సర్పంచ్ జంబుల శ్రీవాణి, ఉప సర్పంచ్ తిప్పరాజు మల్లేష్,సింగిల్ విండో మాజీ చైర్మన్ జంబుల హన్మంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఆంజనేయులు, గ్రామ పెద్దలు దేశమని గోవింద్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశ పూర్వకంగానే సీఎం కేసీఆర్‌ను వేధిస్తోంది



**కృష్ణ సూర్య న్యూస్ :** సిట్ విచారణ పేరుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం,కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వకంగానే వేధిస్తున్నారంటు మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్ శనివారం ఓ ప్రకటనలో విమర్శించారు. సిట్ దర్యాప్తు తీరు, ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ధర్నాలకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని టై రోడ్డు చౌరస్తాలో ఉదయం 9 గంటలకు ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతూ కేసీఆర్ పై కక్షసాధింపు చర్యలకు దిగుతోందని ఆయన ఆరోపించారు. కాబట్టి మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, నాయకులు,అభిమానులు గులాబీ దండు ఐక్యంగా పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పిలుపునిచ్చారు.

## గ్రామపంచాయతీ వస్తువుల దుర్వినియోగంపై గ్రామస్తుల ఫిర్యాదు



**మిడ్జిల్ సూర్య న్యూస్ :** మండలంలోని దోనూరు గ్రామపంచాయతీలో ఉన్న వస్తువులను కాపాడాలని గ్రామ సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శికి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. మండలంలోని దోనూరు గ్రామంలో పంచాయతీ ఆధీనంలో ఉన్న మోటార్లు, స్టార్టర్లు, విద్యుత్ వైర్లను గత కొంతకాలంగా కొందరు వ్యక్తులు తీసుకెళ్లి తమ సొంత ప్రయోజనాలకు వినియోగించుకుంటున్నారని, ఇట్టి విషయంపై గతంలో చాలాసార్లు గ్రామపంచాయతీకి విన్నవించిన ఎవరు పట్టించుకోలేదన్నారు. ఇప్పుడైనా దుర్వినియోగానికి గురవుతున్న గ్రామపంచాయతీ వస్తువులను వారి నుండి తీసుకొని గ్రామపంచాయతీకి వినియోగించవలసిందిగా గ్రామస్తులు కోరారు. గ్రామపంచాయతీ వస్తువులను తమ సొంత పనులకు వినియోగించుకొని దుర్వినియోగానికి పాల్పడిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీకి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.

## శివనామస్మరణతో మారుమోగిన మల్దకల్



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు తిమ్మప్ప స్వామి దివ్య క్షేత్రంలో శివ స్వాములు శనివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ స్వామీజీ హాజరయ్యారు. ముందుగా శ్రీ తిమ్మప్ప స్వామిని ఈశ్వర ఆలయంలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎస్ ఎల్ వి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన శివ స్వాముల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ నియమ నిష్టలతో మండలం రోజులు దీక్ష స్వీకరించిన శివ స్వాముల పూజలతో గ్రామాలు దేవాలయాలు భక్తిని చాటుకున్నాయని తెలిపారు. ఇలాగే కొనసాగుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని రూపుమాభి ద్వైవింతన కలిగి ఉండాలన్నారు. అనంతరం శివ స్వాముల బిక్ష కార్యక్రమాన్ని యువ నాయకులు అనిల్ పట్వారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని పలు గ్రామాల శివ స్వాములతో పాటు హిందూ బంధువులు, సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్ పాల్గొన్నారు.

## కంట్రోల్ రూమ్ ను సందర్శించిన ఎన్నికల పరిశీలకురాలు



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను శనివారం ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కె .సీతాలక్ష్మీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె కంట్రోల్ రూమ్ యొక్క పనితీరును పరిశీలించారు. సంబంధిత అధికారులు తో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి అధికారులకు అందించాలని అన్నారు. కంట్రోల్ రూమ్ కి ఇప్పటి వరకు ఏమైనా ఫిర్యాదుల వచ్చాయా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి సాయిబాబా, డి పి.ఆర్.ఓ.రషీద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు : మక్తల్ సీఐ రామ్ లాల్



**మక్తల్ సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ముఖ్య లక్ష్యంతో మక్తల్ పోలీసులు, హైవే అథారిటీ, రోడ్ సేఫ్టీ అధికారులు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా గురయ్యే బ్లాక్ స్పాట్స్ బస్టాండ్ ఏరియా, నల్లజానమ్మ టెంపుల్ రోడ్డు, దండు రోడ్, చందాపూర్, కన్యక పరమేశ్వరి టెంపుల్ రోడ్డు తదితర ప్రదేశాలను పరిశీలించి ప్రమాదాలకు కారణమవుతున్న వాటిని గుర్తించి త్వరలో ఓవర్ స్పీడ్ వాహనాల నియంత్రణకు చర్యలు తీసుకునే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ వివరాలను జిల్లా ఎస్పీ , జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే హైవే అథారిటీ 167 అధికారులు, రోడ్ సేఫ్టీ అధికారులు, సైన్ బోర్డ్స్, రంబుల్ టిప్స్, స్పీడ్ బ్రేకర్లు, ఐమాక్స్ లైట్లు, బ్లింకింగ్ లైట్స్, జీబ్రా క్రాసింగ్ లైన్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారిస్తామని తెలిపారు.అలాగే పట్టణ కేంద్రంలో వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్క్ చేయడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని, ముఖ్యంగా హోటళ్ల ముందు, వివిధ బ్యాంకుల ముందు, షాపుల సమీపంలో రోడ్లపై వాహనాలు నిలిపివేయడం వల్ల రోడ్డు ప్రమాదాల పెరుగుతున్నట్లు, అందుకు ప్రతి వ్యాపార సంస్థ తప్పనిసరిగా సెక్యూరిటీ సిబ్బందిని నియమించి, వాహనాల పార్కింగ్ రోడ్లపై జరగకుండా,కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే జరిగేలా చూడాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు మరింత పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని సిఐ స్పష్టం చేశారు.ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు.ఈ పరిశీలనలో మక్తల్ యస్ ఐ భాగ్యలక్ష్మి రెడ్డి,167 హైవే అథారిటీ అధికారులు, రోడ్ సేఫ్టీ ఈ ఈ వెంకటరమణ, మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టెట్ మినహాయింపు కోరుతూ ఫిబ్రవరి 5న చలో ఢిల్లీ - పోస్టర్ ఆవిష్కరణ



**పాలమూరు సూర్య న్యూస్:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండి సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఫిబ్రవరి 5న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టనున్నట్టు టీఎస్ యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు కే.రవికుమార్, ఎన్.వెంకటేష్ తెలిపారు. ఉపాధ్యాయ రంగ సమస్యలు పరిష్కరించాలని ఆల్ ఇండియా జైంట్యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన చలోఢిల్లీ పార్లమెంట్ మార్చ్ పోస్టర్లను ఆ సంఘం ఆధ్వర్యంలో శనివారం నగరంలోని అమరవీరుల స్తూపం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, పాఠశాలల మూసివేత, విలీనం నిలిపివేసి, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని, కాంట్రాక్టు, తాత్కాలిక ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం జరిగే కార్యక్రమానికి ఉపాధ్యాయులు తరలిరావాలని కోరారు. ఫిబ్రవరి 5న ఉదయం 10 గంటలకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్దకు చేరుకోవాలని కోరారు. జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు, వివిధ జాతీయ సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు నాయకులు కార్యదర్శులు ఎం వేణుగోపాల్, హేమంత్ కుమార్,సుదర్శన్,కిష్టు నాయక్, జయంతి, అర్చన, ఖాదరయ్య,ఎం.శ్రీను,వేణుగోపాల్ వర్మ పాల్గొన్నారు.

## సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన బెట్టరి రేణుక నాగరాజుకు సన్మానం

### - విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తా. సర్పంచ్ రేణుక నాగరాజు స్పష్టం



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షురాలిగా బెట్టరి రేణుక నాగరాజు ఇటీవల ఎన్నికైన సందర్భంగా బహుజన ప్రజాశక్తి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం బహుజన ప్రజాశక్తి జిల్లా ఇన్‌చార్జి ఇటుకల రాణి ఆధ్వర్యంలో నిర్వహించగా కొల్లాపూర్ కో ఇన్‌చార్జి, రచయిత్రి, గాయని జ్యోతి ముఖ్య వక్తగా పాల్గొన్నారు. జ్యోతి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి రాజ్యాంగం అమల్లోకి వచ్చి దాదాపు 70 సంవత్సరాలు గడిచినా, రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కుల్లో అత్యంత కీలకమైన విద్యా హక్కు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలుకాలేదని విమర్శించారు. పాలకుల నిర్లక్ష్యం, విద్యకు తగిన బడ్జెట్ కేటాయించకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. రాష్ట్రంలో అక్షరాస్యత శాతం 85 శాతానికే పరిమితమైందని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రధానంగా నిరుపేదలు, అణగారిన వర్గాల విద్యార్థులే చదువుకుంటున్నారని తెలిపారు. అక్కడ కూడా కులవివక్ష, మౌలిక సదుపాయాల లేమి వంటి సమస్యలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం ఆమె ప్రభుత్వాన్ని ఉద్దేశించి పలు కీలక డిమాండ్లు చేశారు. 6 నుంచి 14 ఏళ్ల వయస్సు గల విద్యార్థులకు ఉచిత నిర్బంధ విద్య కల్పించేలా 2009 విద్యా హక్కు చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలని, ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులను నియంత్రిస్తూ ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని, పేద విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచి వాటి సంఖ్యను పెంచాలని, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు కనీసం 25 శాతం నిధులు కేటాయించి వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని కోరారు. ఎన్నికల హామీలో భాగంగా ప్రతి మండల కేంద్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో మోడల్ గురుకుల పాఠశాలలు నిర్మించాలన్న హామీని తక్షణమే అమలు చేయాలని, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించి విద్యను ప్రైవేటీకరణ చేయరాదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సర్పంచి విక్టరీ రేణుక నాగరాజు మాట్లాడుతూ, విద్య, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల కోసం జరుగుతున్న ఉద్యమాలకు తాను పూర్తిగా అండగా ఉంటానని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు విద్యా అభివృద్ధికి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాను. ప్రజాప్రతినిధిగా విద్యను ప్రధాన అజెండాగా తీసుకొని ముందుకు సాగుతాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బహుజన ప్రజాశక్తి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని రేణుక నాగరాజును ఘనంగా సన్మానించారు. విద్యా హక్కుల సాధనకు సమిష్టి పోరాటం అవసరమని, ప్రజాప్రతినిధులు బాధ్యతతో ముందుకు రావాలని వక్తలు పిలుపునిచ్చారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**వంగూరు సూర్య న్యూస్ :** మండలంలోనినర్సంపల్లి గ్రామానికి చెందిన కుందేళ్ళ ఉత్తేజ్ అనే యువకుడు చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్ ఐ మహేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన కుందేళ్ళ రామకృష్ణ కుమారుడు 18 సంవత్సరాల కుందేళ్ళ ఉత్తేజ్ 2025 ఇంటర్మీడియట్‌లో ఫెయిల్‌కావడంతో మానసికంగా దిగులు చెందుతు ఉండేవాడు. తల్లిదండ్రులు అతడికి కౌన్సలింగ్ ఇచ్చినఅతని ప్రవర్తనలో మార్పు లేకుండా ఒక్కడే ఒంటరిగా భాదపడుతూవుండేవాడు. మానస్తాపముతో గతనెల 24వ తేదీన కుందేళ్ళ ఉత్తేజ్ నర్సంపల్లి శివారు లో గల డి ఎల్ ఐ కాల్వ వద్ద పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నం చేయగా అతడిని చికిత్సకు కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్లినారు. చికిత్స అనంతరం మరల ఇంటికి తీసుకు వచ్చినారు . మరల ఆరోగ్యం క్షీణించడంతో 29వ తేదిన కల్వకుర్తి మహిత ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం 31 వ తేదీ శనివారం మలక్ పేట్ యశోద ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతి చెందిన ఘటనపై ఎటువంటి అనుమానం లేదని మృతుని తండ్రి కుందేళ్ళ రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచుందని ఎస్ఐ మహేష్ తెలిపారు.

## కొడుకు కోడలు హింసిస్తున్నారని వృద్ధురాలు పిర్యాదు పై కేసు నమోదు

**రేవల్లి సూర్య న్యూస్ :** రేవల్లి గ్రామానికి చెందిన తోకల నర్సమ్మ 65 (సం)ల వృద్ధురాలు ను తన కొడుకు కోడలు కలిసి కొట్టి హింసిస్తున్నారని శనివారం పిర్యాదు చేయడం జరిగింది. రేవల్లి ఎస్ ఐ రజిత తెలిపిన వివరాల మేరకు తోకల నర్సమ్మ యొక్క భర్త లింగయ్య 18 సంవత్సరాల క్రితం మరణించాడు. వారికి నలుగురు కూతుర్లు, ఒక కొడుకు ఉన్నారు, అందరికీ పెళ్లిలు అయినవి, నర్సమ్మ తన కొడుకు భగవంతు కోడలు లక్ష్మి లతో రేవల్లి లో కలిసి ఉంటుంది, అయితే గత కొన్ని రోజులుగా నర్సమ్మ కు కొడుకు కోడలు లకు చిన్న తగదలు జరుగుతువస్తున్నాయి,అందుకు నర్సమ్మ ను వారు తిడుతూ కొడుతున్నారు,కాగా ఈ నెల 27 వ తేదిన రాత్రి 10 గంటలకు కొడుకు భగవంతు కోడలు లక్ష్మి లు కలిసి నర్సమ్మ ను కట్టె తో కొట్టడం తో తీవ్ర గాయాలు తగిలినవి, మరుసటి రోజు ఉదయం రేవల్లి లో ఉంటున్న పెద్ద కూతురు పార్వతమ్మ కు విషయం తెలిసి నర్సమ్మ ను ఆసుపత్రిలో చూపించి చికిత్స చేయించి, తల్లి బాధను చూడలేక శనివారం నర్సమ్మ, పర్వతమ్మ లు పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేశారని చెప్పారు. ఈ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ రజిత చెప్పారు.

## హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి



**కొత్తకోట సూర్య న్యూస్ :** వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ హాస్టల్‌లో అనారోగ్యానికి గురైన విద్యార్థులను దేవర కద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు అందిస్తున్న చికిత్స వివరాలను తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. భవిష్యత్తు దేశానికి ఆస్తులైన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధితశాఖ అధికారులకు సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతతో ఉండాలని, పరిశుభ్రత పాటించాలని, అవసరమైతే అదనపు వైద్య సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హాస్టళ్లలో పర్యవేక్షణ పెంచాలని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే కూడా పాల్గొని విద్యార్థుల పరిస్థితిని దగ్గరగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. వైద్యులు, హాస్టల్ సిబ్బంది, సంబంధిత శాఖ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వానికి సమ్మతి

### - 4వ వార్డు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** రెండేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనకు ప్రజలు సమ్మతి తెలుపుతున్నారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి శనివారం ఉదయం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.కాంగ్రెస్ అభ్యర్థి శర్వందాకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కూడా ఇవ్వకుండా విస్మరించిందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సమస్యలను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు. పట్టణాలను అభివృద్ధి బాటలో నడిపించేందుకు ప్రజలు తమ విలువైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆదిత్య, కాంగ్రెస్ అభ్యర్థి శర్వందా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.ఎల్.ఎన్. రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్‌తో క్రీడాకారులకు ప్రోత్సాహం



**మహమ్మదాబాద్, సూర్యన్యూస్:** తెలంగాణ ప్రభుత్వం సీఎంకప్‌తో క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని, ఎంఈఓ రాజునాయక్ అన్నారు. శనివారం నాడు మహమ్మదాబాద్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సీఎం కప్ క్రీడాల పోటీలకు ముఖ్యఅతిథులుగా, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, సర్పంచ్ రామ్ లాల్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ, మాజీ ఎంపీపీ శాంతిరంగ్య,హాజరై ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 2026-సీఎం కప్‌క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న ప్రతిభను గుర్తించేందుకే సీఎం కప్ క్రీడలను ఏర్పాటు చేశారు అని అన్నారు.గ్రామాలలో ఎంతోమంది ప్రతిభ ఉన్న విద్యార్థులు ఈక్రీడలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈపోటీలతో,గ్రామ మండల జిల్లా రాష్ట్రస్థాయిలో రాణించి.విద్యార్థులు మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలి. గ్రామీణ ప్రాంతాలలో క్రీడా ప్రతిభ కలిగివున్న క్రీడాకారులుకు ప్రభుత్వం తగిన ప్రోత్సవం అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో వేణుగౌడ్ పత్తి గోపాల్,వివిధ గ్రామ సర్పంచులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాలలో కూలీలకు పని కల్పించండి

- పారదర్శకంగా జి రాంజీ పనులను చేపట్టాలి
- ఫీల్డ్ అసిస్టెంట్లకు 29,595 జరిమానా
- పొరపాట్లు చేస్తే చర్యలు తప్పవు
- డిఆర్‌డిఓ నరసింహులు

**చిన్నచింతకుంట, సూర్య న్యూస్ :** వికసిత్ భారత్ జి రామ్ జి పనులను పారదర్శకంగా చెప్పటాలని డిఆర్డిఓ నరసింహులు తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో 15వ విడత సామాజిక ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు నిర్వహించిన పనులపై సామాజిక బృందాలు ఆయా గ్రామాలలో కూలీలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేపట్టారని ఆయన తెలిపారు. నిబంధనలు మేరకు కూలీల మస్టర్లో కొట్టివేతలు ఉండరాదని సూచించారు. ఎన్ ఎం ఎంఎస్ యాప్ లో ఇబ్బందుల వల్ల జరిమానాలు విధించడం జరిగిందన్నారు. గ్రామాలలో ప్రతి కూలికి జి రాంజీ కింద పనులు కల్పించాలని ఆయన ఆదేశించారు. ప్రతి ఏటా సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న మస్టర్ల నమోదులో తప్పులు దొర్లడం పై అసహనాన్ని వ్యక్తం చేశారు. పనులు చేసిన కూలీల డబ్బులను అవకతవకలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్ఎం ఎంఎస్ యాప్ లో తప్పులు



దొరలడంపై ఆయా ఫీల్డ్ అసిస్టెంట్లకు 29వేల 595 రూపాయలను జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. మరో మారు పొరపాట్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సామాజిక ప్రజా వేదికలో డిప్యూటీ డిఆర్డిఓ ముసాయిదా బేగం, డిఇఓ ప్రేమలత, ఎస్ఆర్పి రాఘవులు, ఎంపీడీవోలు లక్ష్మీ నరసింహులు, సుధాకర్ రెడ్డి, ఏపీవో నవీన్ కుమార్, పి ఆర్ ఏ ఈ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం ఊపందుకుంది. అయిజ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ ప్రచారంలో వేగాన్ని పెంచారు. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు, స్థానిక శాసనసభ్యులు విజయుడు సూచనలతో శనివారం మున్సిపాలిటీలోని 7వ మరియు 9వ వార్డులలో ఇంటింటికీ తిరిగి గడపగడప ప్రచారం నిర్వహించారు. 13వ వార్డు కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సి.ఎం. సురేష్ మరియు 14 వ వార్డు డాక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఓటర్లను అభ్యర్థించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ,



ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల మద్దతును కూడగట్టారు. పట్టణ అభివృద్ధి కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని నాయకులు కోరారు. వార్డులలో కార్యకర్తల సందడితో ప్రచార వాతావరణం 'కారు జోరు'గా సాగుతోంది. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, కురువ పల్లయ్య మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మాజీ మంత్రి,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను ఈనెల 3వ,తేదీన ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాడెమోని నరసింహులు మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 3వ,తేదీన ఉదయం 9గంటలకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించిన,తర్వాత జడ్చర్ల కేంద్రంలో ఏర్పాటు చేసే రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త రక్తదానం చేయాలని, ఈ వేడుకలకు



పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రతాప్,మాజీ యంపిపి కర్రోళ్ల శ్రీనయ్య, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ విస్లావత్ చందర్ నాయక్, కో అప్షన్ తాహెర్, నూతన సర్పంచులు రంజిత్, బాలయ్య, సేవ్య నాయక్,తోట రాములు, అనసూయ యాదయ్య, విశాల శివకుమార్, సుమతి రవి, మాజీ సర్పంచులు రఘు గుప్త, సత్యం, అబ్దుల్లా, హన్మంతు, యాదయ్య,ముంత యాదయ్య, గోపాల్ గౌడ్,కృష్ణయ్య గౌడ్, నెత్తికొప్పుల నర్సిములు, పార్టీ నాయకులు వినోద్, రాజు నాయక్, మెండే అంజయ్య, శ్రీకాంత్ రెడ్డి, గుట్టమీది నరసింహులు, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దుప్పటి గట్టు ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించిన ఎండోమెంట్ డిఈ శర్మ



**మద్దూరు సూర్య న్యూస్ :** దుప్పటిగట్టు ఆంజనేయస్వామి టెంపుల్ పనుల ప్రారంభానికి ముందు ఎండోమెంట్ డీ ఈ శర్మ సార్ శనివారం టెంపుల్ నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించడం జరిగింది.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,అదేవిధంగా కొడంగల్ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి కాడ చైర్మన్ వెంకట్ రెడ్డి సహకారంతో ఆంజనేయస్వామి టెంపుల్ కి ఎండోమెంట్ నుండి 50 లక్షలు మంజూరు చేయించిన విషయం అందరికి తెలిసిందే దానితో పాటు ఇంకా 1కోటి 3 లక్షలు ఇంకా అవసరం అవడంతో గ్రామస్థులందరూ ప్రభుత్వం నుండి సహాయం అందించాలని ఎండోమెంట్ డిఈనీ కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటయ్య,ఉప సర్పంచ్ గంధం వెంకటయ్య, టెంపుల్‌చైర్మన్ మొగిలిరెడ్డి, వైస్ ఛైర్మన్ హనుమంత్, వెంకట్రాములు,నరేష్ యాదవ్, ఆంజనేయులు, రవీందర్ గౌడ్, రాజీ రెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట టౌన్, అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757